


www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 24 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 187 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## బంగారం ధరలు మరింత పైపైకి

మరింత దిగజారిన రూపాయి విలువ
ఆర్థిక మందగమనం తప్పదన్న సంకేతం



# వన్ స్టేట్.. వన్ డిజిటల్ కార్డు విధానం

### పైలెట్ ప్రాజెక్టుగా అమలుకు నిర్ణయం
### ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం ఆదేశాలు



**హైదరాబాద్,సెప్టెంబర్23(అక్షరం న్యూస్):** రాష్ట్రంలో కుటుంబ డిజిటల్ కార్డుల జారీకి కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. డిజిటల్ కార్డులపై మంత్రులు దామోదర రాజనర్సింహ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. కుటుంబ డిజిటల్ కార్డుల జారీ కోసం ప్రతి నియోజకవర్గంలోని ఒక పట్టణం, ఓ గ్రామంలో పైలట్ ప్రాజెక్టు చేపట్టాలని రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. 'వన్ స్టేట్.. వన్ డిజిటల్ కార్డు' విధానం చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. రేషన్, ఆరోగ్య సేవలతోపాటు సంక్షేమ పథకాలన్నీ ఒకే కార్డు ద్వారా అమలు చేసేలా ప్రణాళిక చేస్తోంది. కుటుంబ డిజిటల్ కార్డు ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా సంక్షేమ పథకాలు పొందేలా ప్రణాళికలు వేయాలని సీఎం సూచించారు. డిజిటల్ కార్డులో కుటుంబ సభ్యులందరి హెల్త్ ప్రొఫైల్ పొందుపరిచి, దాని ద్వారానే ఆరోగ్య సేవలు అందించాలన్నారు. అర్హులందరికీ కుటుంబ డిజిటల్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని, దీని కోసం జిల్లాల వారీగా ప్రత్యేక వ్యవస్థ ఉండాలని సీఎం సూచించారు. రాజస్థాన్, హరియాణా, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో అమల్లో ఉన్న విధానాలను అధ్యయనం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## తిరుమల ఆలయంలో
# శాంతిహోమం

**పంచగవ్యాలతో శ్రీవారి ఆలయంలో ప్రోక్షణ**
**ఒకరోజు హోమంతో అంతటా సంప్రోక్షణ కార్యక్రమం**
**స్వచ్ఛమైన నేతితోనే లడ్డూలు..ఇతర ప్రసాదాల తయారీ**
**తితిదే ఈవో శ్యామలరావు, ప్రధానార్చకుల వివరణ**




తిరుమల,సెప్టెంబర్23: శ్రీవారి ఆలయంలో జరిగిన దోషాలకు ప్రాయశ్చిత్తంగా శాంతి హోమం నిర్వహించారు. ఆలయంలోని అన్ని విభాగాల్లో ప్రోక్షణ కార్యక్రమాలు చేపట్టారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడకంతో అపచారం జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం శ్రీవారి ఆలయంలో మహా శాంతియాగం చేపట్టారు. పూర్ణాహుతితో శాస్త్రోక్తంగా హోమం పూర్తి అయ్యింది. సోమవారం రోహిణి నక్షత్రం శ్రీవారికి ముహూర్త బలం కావడంతో ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు మహాశాంతి యాగాన్ని నిర్వహించారు. ఆలయంలోని యాగశాలలో ఆగమ పండితులు, అర్చకులు హోమం నిర్వహించారు. ముందుగా మహాశాంతి యాగం, వాస్తు హోమం నిర్వహణ జరిగింది.కాగా శ్రీవారికి నిర్వహించే ఆర్జితసేవలకు ఆటంకం కలగకుండా ఒక్కరోజు మాత్రమే యాగం నిర్వహించేలా ఆగమ పండితులు నిర్ణయిం చారు. ప్రస్తుతం మహా శాంతి యాగం ముగియగా.. పంచగ వ్యాలతో శ్రీవారి ఆలయంతో పాటు వకుళ మాత పోటు, లడ్డు పోటు, బూందీ పోటు, ప్రసాద విక్రయశాలల్లో

## దుర్గం చెరువు ఎఫ్‌టిఎల్
# నిర్ధారించండి

**అప్పటి వరకు కూల్చివేతలు ఆపండి**
**బాధితుల ఫిర్యాదుతో హైకోర్టు ఆదేశాలు**

**హైదరాబాద్,సెప్టెంబర్23(అక్షరం న్యూస్):** చెరువులు, నాలాలపై ఆక్రమణలను కూల్చివేస్తూ దూసుకెళ్తున్న హైడ్రాకు తెలంగాణ హైకోర్ట్ కీలక ఆదేశాలు జారీ చేసింది. దుర్గం చెరువు పరిసరాల్లో హైడ్రా కూల్చివేతల పై హైకోర్ట్ స్టే విధించింది. 2014లో జారీ చేసిన ప్రిలిమినరీ నోటిఫికేషన్‌పై దుర్గం చెరువు పరిసర నివాసితులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు పిటిషన్ దాఖలు చేశారు. ఈ అభ్యంతరాలను లేక్ ప్రొటెక్షన్ కమిటీ పరిగణలోకి తీసుకోవాలని హైకోర్ట్ పేర్కొంది. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ నిర్ధరణ శాస్త్రీయంగా జరగలేదంటూ పలువురు దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఎఫ్‌టీఎల్



## కులగణన పేరు చెబితేనే
# ప్రధానికి భయం

**భాజపా బహుజన వ్యతిరేకి అంటూ రాహుల్ విమర్శలు**



## సన్నాలు, దొడ్డు వడ్లకు వేర్వేరుగా
# కొనుగోలు కేంద్రాలు

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**



# గుజరాత్‌లో దారుణ ఘటన

**బాలికపై అత్యాచారానికి ప్రిన్సిపల్ యత్నం -ప్రతిఘటించడంతో గొంతునులిమి హత్య**

**గాంధీనగర్,సెప్టెంబర్23(ఆర్‌ఎన్‌ఎ):** గుజరాత్‌లో మరో దారుణం వెలుగు చూసింది.స్కూల్ ప్రిన్సిపల్ చేతిలో బాలిక హత్యకు గురైంది. కారులో విద్యార్థినిపై ప్రిన్సిపాల్ అత్యాచార చేయడానికి ప్రయత్నించడం తో బాలిక ప్రతిఘటించింది. ఈ క్రమంలో బాలిక గొంతు నులిమి చంపేసి అనంతరం మృతదేహాన్ని స్కూల్ వెనుక పడేసిన సంఘటన గుజరాత్ రాష్ట్రం దాహోద్ జిల్లా సింగ్వాద్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం?. గోవింద్ నాథ్ అనే పంతులు



## శ్రీలంక అధ్యక్షుడిగా
# దిసానాయకే ప్రమాణం

**ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించడమే కర్తవ్యమని వెల్లడి**



## సీఎం రేవంత్‌తో
# మహేశ్ దంపతుల భేటీ

**వరదబాధితులకు 50లక్షల చెక్కు అందచేత**



**హైదరాబాద్,సెప్టెంబర్23(ఆర్‌ఎన్‌ఎ):** ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు అందతూనే ఉన్నాయి. తాజాగా సినీ నటుడు మహేష్ బాబు దంపతులు రూ.50 లక్షలు విరాళం అందజేసారు. కథానాయకుడు మహేశ్‌బాబు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. వరద బాధితుల సహాయార్థం ప్రకటించిన రూ.50 లక్షల చెక్కును సీఎంకు అందజేశారు. దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. పొడవాటి జుత్తు, గడ్డంతో మహేశ్ న్యూలుక్ అభిమానులను ఆకట్టుకుంటోంది. తన తదుపరి చిత్రంలో ఆయన ఈ లుక్‌లో కనిపించనున్నారని సమాచారం. మహేశ్‌బాబు, రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కనుంది. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకూ చూడని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి ఆవిష్కరించబోతున్నారని రచయిత విజయేంద్రప్రసాద్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నారు.

# తిరుమల ఆలయంలో శాంతిహోమం

అర్చకులు సంప్రోక్షణ చేపట్టారు. ఆల యంలో శాంతి హోమం, పంచగవ్య ప్రోక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమాల అనంతరం తితిదే ఈవో శ్యామలరావు, ఆలయ అర్చకులు మీడియాతో మాట్లాడారు. ఆలయంలోని అన్ని విభాగాల్లో ప్రోక్షణ కార్యక్రమాలు చేసినట్లు ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు తెలిపారు. స్వామి వారికి మహానైవేద్యం పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రసాదాల తయారీ కేంద్రాల్లో ప్రోక్షణ చేస్తున్నామని అన్నారు. దోషం కలిగిందన్న భావన లేకుండా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. చివరిగా పూర్ణాహుతి కార్యక్రమంతో అన్ని దోషాలు తొలగుతాయని తెలిపారు. భక్తులెవరూ ఆందోళన చెందవద్దన్నారు. ఇటీవల జరిగిన దోషాలు తొలగిపోవాలని శాంతి హోమం చేశాం. పవిత్రోత్సవాలకు ముందే నెయ్యి మార్చేశాం. లడ్డూ ప్రసాదం విషయంలో ఇకపై ఎలాంటి అనుమానాలొద్దు. పవిత్రోత్సవాల ముందు జరిగిన దోషం.. పవిత్రోత్సవాలతో పోయింది. మార్చిన నెయ్యితోనే ఆ తర్వాత ప్రసాదాలు తయారుచేశాం. తెలిసీ తెలియక జరిగిన దోషాలు శాంతిహోమం, ప్రోక్షణతో తొలగుతాయని వేణుగోపాల దీక్షితులు అన్నారు. తిరుమలలో కలకలం రేపిన కల్తీ నెయ్యి దోషాన్ని గత నెల ఆగస్టులో సంప్రోక్షణతో పోగొట్టామని, భక్తులు ఎవరూ ఆందోళన చెందవద్దని టీటీడీ కార్యనిర్వహణాధికారి శ్యామలరావు వెల్లడించారు. తిరుమల ఆలయంలో నిర్వహించే అనేక కార్యక్రమాల్లో తెలుసో తెలియక జరిగే దోష నివారణకు ప్రతి ఏడాది శ్రావణ మాసంలో పవిత్రోత్సవాలు నిర్వహిస్తాం. ఇందులో భాగంగా ఆగస్టులోనే ఆలయంలో అన్న ప్రసాదపోటు, లడ్డూ పోటులో సంప్రోక్షణ చేశాం. అందులోని కృష్ణస్వామి మూర్తులకు పవిత్రాలను సమర్పించాం. కల్తీ నెయ్యి వలన ఏమైనా దోషాలు ఉండుంటే కూడా తొలగిపోయాయి. అయినప్పటికీ భక్తుల్లో నెలకొన్న ఆందోళన దృష్ట్యా ఆగమశాస్త్ర పండితులు, పెద్దజియ్యంగార్లను సంప్రదించిన తర్వాత సీఎం చంద్రబాబు శ్రీవారి ఆలయంలో ఒకరోజు శాంతి హోమం నిర్వహిస్తే బాగుంటుందని సూచించారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం 6 నుంచి 10 గంటల వరకు శాంతిహోమం చేపట్టామని అన్నారు. శ్రీవారి ఆలయంలోని యాగబావి వద్ద యాగశాలలో, మూడు హోమగుండాలు (వాస్తు, సభ్యం, పౌండరీక) ఏర్పాటు చేసి శాస్త్రోక్తంగా నిర్వహించామని అన్నారు. అదేవిధంగా అన్ని ఆలయాల్లో పంచగవ్య ప్రోక్షణ చేపట్టామని ఈవో శ్యామలరావు వివరించారు.

## దుర్గం చెరువు ఎఫ్‌టిఎల్

# నిర్ధారించండి

బాధితుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. వారంలోపు చెరువుల పరిరక్షణ కమిటీ ముందు హాజరై అభ్యంతరాలను చెప్పాలని బాధితులకు సూచించింది. 6 వారాల్లోపు ఎఫ్‌టీఎల్ పరిధిని నిర్ధరించాలని హైకోర్టు ఆదేశించింది. అప్పటి వరకు అక్కడ ఎలాంటి కూల్చివేతలు చేపట్టబోమని జీహెచ్‌ఎంసీ తెలిపింది. రికార్డుల ప్రకారం దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ 65 ఎకరాలు మాత్రమే ఉందని.. అధికారులు 160 ఎకరాలు అని చెప్పడం సరైందని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అక్టోబర్ 4న లేక్ ప్రొటెక్షన్ కమిటీ ముందు దుర్గం చెరువు పరిసర నివాసితులు హాజరు కావాలని కోర్ట్ తెలిపింది. అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని అక్టోబర్ 4 నుంచి ఆరు వారాల లోపు తుది నోటిఫికేషన్ జారీ చేయాలని స్పష్టం చేసింది. ఈ మేరకు లేక్ ప్రొటెక్షన్ కమిటీకి హైకోర్టు ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ పరిణామంతో దుర్గం చెరువు పరిసర నివాసితులకు ఊరట దక్కినట్టు అయ్యింది. కాగా జెట్ స్పీడ్‌లో హైడ్రా బుల్డోజర్లు దూసుకెళ్తున్నాయి. జూన్ 26 నుంచి కూల్చివేతలు మొదలు పెట్టింది. ఇప్పటి వరకు 30 ప్రాంతాల్లో 300 ఆక్రమణలను కూల్చి వేసింది. ఆక్రమణలకు గురైన 120 ఎకరాలను ప్రభుత్వానికి అప్పగించింది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లను కబ్జా చేస్తూ బహుళ అంతస్తుల నిర్మాణాలపై ఫిర్యాదులు రావడంతో చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలిస్తున్నారు. వెంటనే రంగంలోకి దిగి హైడ్రా సిబ్బంది కూల్చివేస్తున్నారు. హై రీచ్ జా క్రషర్స్‌తో పాటు జేసీబీలతో, బుల్డోజర్లతో కూల్చి వేతలు చేపట్టారు. జీహెచ్‌ఎంసీతో పాటు ఓఆర్ఆర్ లోపల ఉన్న 27 మున్సిపాలిటీలు, 33 గ్రామాల్లో హైడ్రా దూకుడు పెంచింది. అమీన్ పూర్‌లో హైడ్రా బిగ్ ఆపరేషన్ చేపట్టింది. 17 గంటలపాటు నాన్ స్టాప్‌గా ఇళ్లులు, భవనాలు, అపార్టుమెట్లు కూల్చివేసింది. అలాగే ఓ హాస్పిటల్, రెండు అపార్ట్ మెంట్లు కూల్చివేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. పటేల్ గుడాలో 16 విల్లాలు కూల్చివేసింది. సోమవారం తెల్లవారుజాము ఒంటిగంట వరకు కూల్చివేతలు కొనసాగాయి. హైడ్రా ఏర్పాటు తర్వాత తొలిసారిగా డే అండ్ నైట్ కూల్చివేతలు జరిగాయి. అక్రమ నిర్మాణాలకు అనుకొని ఉన్న పక్క ఇళ్లకు డ్యామేజ్ కాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. హైడ్రా 17 గంటలపాటు హైరిస్క్ ఆపరేషన్ కొనసాగించి రికార్డు క్రియేట్ చేసింది. గణెశిశ్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో రెండు వారాలపాటు కూల్చివేతలకు తాత్కాలిక విరామం ప్రకటించిన హైడ్రా.. తిరిగి తన పనిని మొదలుపెట్టింది. చెరువులు, ప్రభుత్వ స్థలాల్లోని అక్రమ నిర్మాణాలపై మరోసారి కొరడా ఝుళిపించింది. ఏకకాలంలో కూకట్‌పల్లిలో, అమీన్‌పూర్ మునిసిపాలిటీలోని కిష్టారెడ్డిపేట, పటేల్‌గూడలో ప్రభుత్వ భూముల్లోని నిర్మాణాలను నేలమట్టం చేసింది. కూకట్‌పల్లి శాంతినగర్‌లోని నల్లచెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో, కిష్టారెడ్డిపేటలోని ఎకరంపైగా, పటేల్‌గూడలోని మూడు ఎకరాలకుపైగా విస్తీర్ణంలోని నిర్మాణాలను కూల్చివేసింది. రెవెన్యూ, నీటి పారుదల, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో కలిసి హైడ్రా బృందం కూల్చివేతలు చేపట్టింది. మూడు ప్రాంతాల్లోని 8 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఆక్రమణలు, భవనాలు తొలగించినట్టు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. అయితే తమ సామాన్లను కూడా తీసుకునే సమయం ఇవ్వకుండా నిర్మాణాలు నేలమట్టం చేశారని బాధితులు లబోదిబోమన్నారు.

# బంగారం ధరలు మరింత పైపైకి

ముంబై,సెప్టెంబర్23: రూపాయి విలువ మరింత దిగజారింది. బంగారం ధరలు పైపైకి పోతున్నాయి. దీంతో మన ఆర్థిక వ్యవస్థలో కొంత ఒడిదుడుకులు తప్పేలా లేవు. విదేశీ మారక నిల్వలపై దీని ప్రభావం పడనుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే దిగుమతులపైనా ప్రభావం ఉంటుందని అంటున్నారు. వంటనూనెల ధరలు అమాంతంగా పెరగడంతో ఇప్పుడు సామాన్యులపై మళ్లీ భారం పడుతోంది. ధరల అదుపులో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అవుతోంది. పుంకాలు తగ్గించినా బంగారం, వెండి ధరల పరుగులు ఆగడం లేదు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల పెంపు నేపథ్యంలో రూపాయి పతనం కొనసాగుతోంది. రూపాయి విలువ మరింత దిగజారింది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా డాలరుతో పోల్చితే 83.53కు పెరిగింది. ఉక్రెయిన్‌లో మళ్లీ ఉద్రిక్తతలు పెరగడం, ద్రవ్యోల్బణం కట్టడి లక్ష్యంగా వేర్వేరు దేశాల కేంద్ర బ్యాంకులు వడ్డీ రేట్లు పెంచుతున్న నేపథ్యంలో.. సురక్షిత పెట్టుబడుల వైపే మదుపర్లు మొగ్గుచూపుతున్నారు. డాలరుపై పెట్టుబడులే భద్రమని వారు భావిస్తున్నారు. ఫలితంగా అమెరికన్ కరెన్సీ క్రమంగా బలపడుతోంది.అమెరికా ఫెడరల్ రిజర్వ్ ముమ్ముందు కూడా వడ్డీ రేట్ల పెంపు ఉంటుందని స్పష్టమైన సంకేతాలిచ్చింది. ఈ పరిణామాల మధ్య మదుపర్లు లాభాలు బాగుంటాయనే ఆశతో అమెరికా మార్కెట్ల వైపు మొగ్గుచూపుతుండగా.. ఆ దేశ కరెన్సీ పుంజుకుంటోంది. రూపాయి ఒత్తిడికి గురవుతోంది. సాధారణంగా రూపాయి పతనాన్ని ఎదుర్కొనేందుకు రిజర్వు బ్యాంకు జోక్యం చేసుకుంటుంది. డాలర్ల విక్రయం ద్వారా రూపాయి మరింత క్షీణించకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తుంది. అయితే.. విదేశీ మారక నిల్వలు భారీగా తగ్గిన నేపథ్యంలో ఆర్‌బీఐ ఏం చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. రూపాయి క్షీణత వల్ల సామాన్యుడి బతుకు భారమవుతుంది. ద్రవ్యోల్బణం పెరుగుతుంది. వస్తు సేవలకు అధికంగా చెల్లించాల్సి వస్తుంది. విదేశాల నుంచి దిగుమతయ్యే వంటనూనె, పప్పుదినుసులకూ అధిక ధరలు చెల్లించాలి. అంతర్జాతీయ వ్యాపారం డాలర్లలోనే జరుగుతుంది కాబట్టి, సరఫరా చేసిన దేశానికి వాటిల్లోనే చెల్లించాలి. రూపాయి విలువ క్షీణిస్తే డాలర్ల కోసం ఎక్కువ వెచ్చించాల్సి వస్తుంది. ముడి సరకుల్లో అత్యధిక భాగం దిగుమతి చేసుకునే పరిశ్రమలు కరెన్సీ విలువ క్షీణత వల్ల దెబ్బతింటాయి. ఇతర దేశాలకు విహారయాత్రలకు వెళ్లాలంటే అధికంగా ఖర్చవుతుంది. విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థులపై కూడా భారం పెరుగుతుంది. తమ వస్తువులను, సేవలను ఇతర దేశాలకు ఎగుమతి చేసే రంగాలు కరెన్సీ విలువ క్షీణత వల్ల లబ్ది పొందుతాయి. ముఖ్యంగా భారత ఐటీ, ఫార్మా రంగాలకు ఈ పరిస్థితి వల్ల ప్రయోజనం చేకూరుతుంది. డాలరుకు ఎక్కువ రూపాయలు అందుతాయి కాబట్టి రూపాయి క్షీణత వల్ల ప్రవాస భారతీయ కుటుంబాలు లాభపడతాయి. పెరుగుట.. విరుగుట కొరకే అన్న సామెత బంగారానికి మాత్రం వర్తించడం లేదు. ఎంత పెరిగినా తగ్గేది మాత్రం కొంతే. బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు సర్వసాధారణం. కానీ తగ్గినప్పుడు చాలా హ్యాపీ అనిపిస్తుంది. అయితే తగ్గిన దానికి డబుల్ పెరిగిందో చాలా ఇబ్బందికరంగా అనిపిస్తుంది. ప్రస్తుతం అదే జరిగింది. బంగారం తగ్గిందనుకుని సంతోషించే లోపు తగ్గినదానికి డబుల్ పెరిగింది. అమెరికాలో, భవిష్యత్ వడ్డీ రేట్ల కోతలను దృష్టిలో పెట్టుకుని ఇన్వెస్టర్లు బంగారాన్ని ఎక్కువగా కొంటున్నారు, దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లో గోల్డ్ రేటు హై రేంజ్‌లో ఉంది. ప్రస్తుతం, ఔన్స్ (28.35 గ్రాములు) బంగారం ధర 2,654 డాలర్ల వద్ద ఉంది. మన దేశంలో, 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి (24 కేరెట్లు) ధర 220 రూపాయలు, ఆర్నమెంట్ గోల్డ్ (22 కేరెట్లు) ధర 200 రూపాయలు, 18 కేరెట్ల బంగారం రేటు 160 రూపాయల చొప్పున పెరిగాయి. వెండి రేటులో ఎలాంటి మార్పు లేదు. మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 76,150 వద్దకు; 22 క్యారెట్ల బంగారం ధర 69,800 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర 57,110 వద్దకు చేరింది. కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్‌లో 98,000 గా ఉంది.


## కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్య క్షుడిగా కంచర్ల బాలకిషన్ గుప్తాప్రమాణ స్వీకారం

**ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్: కాల్వ సుజాత**



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 23/అక్షరం న్యూస్:**

కామారెడ్డి జిల్లా ఆర్య వైశ్య మహా సభ అధ్యక్షుడిగా కంచర్ల బాల కిషన్ గుప్తా ప్రమాణ స్వీకారం చేశారు సోమవా రం ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా కంచర్ల బాలకిషన్ గుప్తాను ప్రమాణస్వీకారం చే యించారు అనంతరం జిల్లా కార్యవర్గ స భ్యులచేత ప్రమాణ స్వీకారం చేయించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాం గ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్యులకోసం ఆర్య వై శ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం శుభ పరిణామమని రాష్ట్ర చరిత్రలోనే గుర్తింపు రోజుగా పేర్కొన్నారు ఆర్యవైశ్యనాయకులు ముమ్ముందు ఆర్యవైశ్యులకు అండగాఉండి ముందుకు నడిపించాలని ఆమె ఈ సంద ర్భంగా కోరారు అనంతరం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా ఎన్నికైన కంచర్ల బాలకిషన్ గుప్తా మాట్లాడుతూ జిల్లా ఆర్య వైశ్య కుటుంబాలను అండగా ఉంటూ వా రిని రాజకీయంగాను వ్యాపార పరంగాను ఒక బలమైన వర్గంగా తయారు చేయడాని కి తాను కృషి చేస్తానని తెలిపారు ఆర్యవై శ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే స్థాని క సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు ఆర్యవైశ్య మ హిళలు అన్ని రంగాల్లో ముందుండి నడవా లని వారికి రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు అండగా ఉంటారని ఆయన ఈ సందర్భం గా తెలిపారు ఈ కార్యక్రమానికి కామారెడ్డి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కం చర్ల లింగం గుప్త ఆర్యవైశ్య రాష్ట్ర నాయకు లు మాజీ డిసిసి అధ్యక్షుడు కైలాష్ శ్రీనివా స్ గుప్తా కామారెడ్డి జిల్లాఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడునార్ల రత్నకుమార్ గుప్త మాజీ అధ్యక్షుడు దర్శన్ గుప్తా, వంగపల్లి నాగభూషణం గుప్తా నూతనంగా ఎన్నికైన ఆర్య వైశ్య కార్యవర్గ సభ్యులు రాచకొండ సందీప్ ఉప్పల సంతోష్ గుప్తా రాచకొండ హరిబాబు గుప్త ఏంసాని సుధాకర్ గుప్తా మాజీ ఎంపీపీ చెన్న లక్ష్మణ్ గుప్తాఎర్ర శ్రీని వాస్ గుప్త మాశెట్టి వెంకటశం గుప్తా పిడి హరి నారాయణ గుప్తా మాజీ వైస్ ఎంపీపీ చెన్న సతీష్ గుప్తా కాపర్తి శ్రీధర్ గుప్తా ఓర విట్టల్ గుప్తా తదితరులు పట్టణానికి చెంది న ఆర్య వైశ్యులు పాల్గొన్నారు



## మరమ్మత్తు కోసం ఎదురుచూస్తున్న వైకుంఠ రథం

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -23(అక్షరం న్యూస్ )**



మండల, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ఎమ్మెల్యే కేటీఆర్ సహకారంతో ముస్తాబాద్ మండలనికి గ్రామీణ వైకుంఠ రథాన్ని ఏర్పాటు చేశారు. ముస్తాబాద్ మండల కేంద్రం తో పాటు ఎవరైనా చనిపోతే వైకుంఠ రథం ద్వారానే శవాలను స్మశాన వాటికకు తరలిస్తున్నారు. అయితే గత కొద్ది రోజుల క్రితం వైకుంఠ రథం వాహనానికి రిపేరు కావడంతో పట్టించుకునే వారే కరువయ్యారు. . మండల వ్యాప్తంగా ఎవరైనా చనిపోతే వైకుంఠానికి ఫోన్ చేసినా స్పందించడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వైకుంఠ రథాన్ని వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.. అప్పటి ప్రజా ప్రతినిధి శరత్ రావు హాయంలో కార్యాలయ సిబ్బంది పర్యవేక్షణ చేసేది.ప్రస్తుతం వైకుంఠ రథానికి మరమత్తుల దుస్థితి ఏర్పడింది. దీన్ని పట్టించుకునే నాధుడు లేక ప్రజలకు వైకుంఠ రథం సేవలు అందడం లేదు. ఉదారత గల నాయకులు గాని, సామాజిక సేవవేత్తలు, ముందుకు వచ్చి దీన్ని మరమ్మత్తు చేయాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## కేంద్ర ప్రభుత్వ రూపొందించిన లేబర్ కోడ్ ప్రతులను దగ్ధం చేసిన ఐఎఫ్టియు

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కేంద్ర రూపొందించిన కార్మిక చట్టాలను వ్యతిరేకంగా ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఎన్టిపిసి లేబర్ గేట్ ఎదురుగా కార్మిక సంఘాల పిలుపుమేరకు సోమవారం నిరసన చేపట్టారు.ఈ కార్యక్రమంలో లేబర్ కోడ్ ల ప్రతులను దగ్ధం చేశారు.. ఈ సందర్భంగా ఐఎఫ్టియురాష్ట్ర నాయకులు తోకల రమేష్, గుజ్జుల సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం మోడీ ప్రభుత్వం అత్యంత నిరంకుశంగా ఎలాంటి చర్చ లేకుండా పార్లమెంటులో కార్మిక చట్టాలను సవరించింది. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాసే విధంగా కార్మిక చట్టాలను రూపొందించి ఆమోదించింది. ఆదానీ అంబానీ లాంటి కార్పోరేట్ శక్తులకు కార్మిక చట్టాలను తాకట్టు పెట్టే విధంగా వ్యవహరించింది. ఈనాడు దేశవ్యాప్తంగా కార్మిక వర్గం మోడీ చర్యలను నిరసిస్తూ బ్లాక్ డే ను విజయవంతంగా కొనసాగిస్తున్నది. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం కార్మిక వర్గానికి బహిరంగంగా క్షమాపణ చెప్పిగా కార్మిక చట్టాలను సవరించే చర్యలను, లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మోడీ ప్రభుత్వం విధానాలను తిప్పికొట్టాలంటే దేశంలో బలమైన విశాల ఐక్య ఉద్యమం జరగాలి. ఆ దిశగా కార్మిక వర్గం ఉద్యమాలలో కలిసి రావాలని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చైతన్యంతో ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. లిఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఆడెపు శంకర్, మార్త రాములు, గొల్లపల్లి చంద్రయ్య, పెండ్యాల రమేష్, కలవల రాయమల్లు, కోడిపుంజుల లక్ష్మి, గూడూరి వైకుంఠం, బత్తుల సదానందం, బత్తుల రాజన్న, ఎస్.డోమన్, తదితరులు పాల్గొన్నారు.



సన్నాలు, దొడ్డు వడ్లకు వేర్వేరుగా

# కొనుగోలు కేంద్రాలు

**హైదరాబాద్,సెప్టెంబర్23(అక్షరం న్యూస్):**

సన్నాలు, దొడ్డు వడ్లకు వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. ఖరీఫ్ సీజన్‌లో 60.39 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేశారని, 146.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నట్లు మంత్రి చెప్పారు. 40 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలకు గోదాములను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఖరీఫ్ నుంచి సన్నాలకు రూ.500 బోనస్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి వచ్చే ధాన్యం కొనుగోలు చేస్తే చర్యలు కఠినంగా ఉంటాయని మిల్లర్లను హెచ్చరించారు. ధాన్యం కొనుగోలుపై పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో జరిగిన ఈ సమీక్షలో.. 2024-25 వానా కాలం మార్కెటింగ్ సీజన్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్, అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి గింజా కొనుగోలు చేస్తుందన్నారు. అందుకు 7,139 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు.

కులగణన పేరు చెబితేనే

# ప్రధానికి భయం

న్యూఢిల్లీ,సెప్టెంబర్23: కులగణన పేరు చెప్పడానికే ప్రధాని భయపడుతున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భాజపాపై మండిపడ్డారు. భాజపా బహుజన వ్యతిరేకి ఆయన ఆరోపించారు. కేంద్రం తమకు వ్యతిరేకంగా ఎన్ని ప్రచారాలు చేసినా.. రిజర్వేషన్లను కాపాడుకుంటామన్నారు. బహుజనులు వారి హక్కులను పొందడం బహుశా ఇష్టం లేదేమోనని సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు. బహుజన వ్యతిరేక భాజపా ఎన్ని అబద్ధాలు వ్యాప్తి చేసినా – రిజర్వేషన్లకు నష్టం జరగనివ్వం. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించి సమగ్ర కులగణన జరిపి ప్రతీ వర్గానికి హక్కులు, వాటా, న్యాయం జరిగేవరకు ఆగబోము' అని రాహుల్ అన్నారు. కులగణన అనేది దేశంలోని రాజకీయ సమస్య మాత్రమే కాదని, వెనకబడిన వర్గాల వారికి న్యాయం చేయడమే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఇప్పటికే పలుమార్లు రిజర్వేషన్ల గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. ఇటీవల అమెరికా పర్యటనలో ఉన్న కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ రిజర్వేషన్ల అంశంపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ప్రస్తుతం భారత్‌లో ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్ గాంధీ అన్నారు. అప్పటివరకు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం అంతంత మాత్రంగానే ఉందన్నారు. దేశంలో అన్నివర్గాల వారికీ పారదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాతే రిజర్వేషన్ల రద్దు గురించి తమ పార్టీ ఆలోచిస్తుందని వ్యాఖ్యానించారు. దీంతో ఆయన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. రాహుల్‌పై విమర్శలు వచ్చాయి. దీంతో ఆయన తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## గుజరాత్‌లో దారుణ ఘటన

ఓ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడి గా పని చేస్తున్నాడు. 10.20 నిమిషాలకు గోవింద్ తన కారులో స్కూల్ కు వెళ్తుండగా బాలికను(6) తీసుకెళ్లాలని ప్రిన్సిపాల్‌ను తల్లి బతిమాలింది. దీంతో ఆరేళ్ల బాలికను కారులో ఎక్కించుకున్నాడు. మార్గం మధ్యలో బాలికపై ప్రిన్సిపాల్ అత్యాచారం చేయడానికి ప్రయత్నిస్తుండగా విద్యార్థిని ప్రతిఘటించింది. ఈ విషయం బయటకు తెలిస్తే తన పరువు పోతుందని వెంటనే బాలిక గొంతునులిమి చంపేశాడు. బాలిక మృతదేహాన్ని కారులో డిక్కీలో పడేసిన అనంతరం స్కూల్ కు వెళ్లాడు. ఎవరు లేని సమయంలో కారు డిక్కీలో నుంచి మృతదేహాన్ని బయటకు తీసి స్కూల్ వెనుక బాగంలో పడేశాడు. స్కూల్ బ్యాగ్, చెప్పులు తరగతి గదిలో పడేశాడు. సాయంత్రం కూతురు ఇంటికి రాకపోవడంతో గ్రామంలో తల్లిదండ్రులు వెతికారు. పాఠశాల ఆవరణంలో వెతకగా స్కూల్ వెనుకభాగంలో బాలిక మృతదేహం కనిపించింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ప్రిన్సిపాల్‌ను గోవింద్‌నాథ్‌ను అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. తానే చంపినట్లు ఒప్పుకోవడంతో అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## శ్రీలంక అధ్యక్షుడిగా దిసానాయకే ప్రమాణం

కొలంబో,సెప్టెంబర్23: శ్రీలంకలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు దిసానాయకే సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. మార్క్సిస్ట్ పార్టీ లీడర్ అనుర కుమార దిసానాయకే ఆ దేశ అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టారు. సెప్టెంబర్ 21న జరిగిన ఎన్నికల్లో మార్క్సిస్ట్-లీనింగ్ నేషనల్ పీపుల్స్ పవర్ కూటమి అధినేతగా పోటీ చేసిన 55 ఏళ్ల దిసానాయకే మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘేను ఓడించాడు. శ్రీలంక ఆర్థిక సంక్షోభాన్ని ఒంటరిగా పరిష్కరించుకోలేదని దిసానాయకే అన్నారు. ప్రమాణస్వీకరారం అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేను మాంత్రికుడిని కాదు.. సాధారణ పౌరుడిని అని ముందే చెప్పాను. నాకు తెలిసినవి, తెలియనివి ఉన్నాయి. ఈ దేశాన్ని ఉద్ధరించడానికి విజ్ఞానం, నైపుణ్యాలు ఉన్నవారిని సేకరించడమే నా లక్ష్యం.' అని ఆయన అన్నారు. చైనా, భారత్, మాల్దీవ్ దేశాలకు చెందిన నాయకులు సోమవారం దిసానాయకేకు అభినందనలు తెలిపారు. శ్రీలంక తన జాతీయ స్థిరత్వం, అభివృద్ధిని కొనసాగించాలని చైనా భావిస్తోందని.. సాఫీగా ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధిలో నిర్మాణాత్మక పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉందని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి సోమవారం తెలిపారు. 2000లో తొలిసారిగా పార్లమెంటుకు ఎన్నికైన దిసానాయకే అప్పటి అధ్యక్షురాలు చంద్రికా కుమారతుంగ ఆధ్వర్యంలో వ్యవసాయం, నీటిపారుదల శాఖ మంత్రిగా కొంతకాలం పనిచేశారు. 2019లో తొలిసారి అధ్యక్ష పదవికి పోటీ చేసి రాజపక్సే చేతిలో ఓడిపోయారు. మళ్లీ 2024లో రణిల్ విక్రమసింఘేపై అధ్యక్ష పోటీలో గెలిచారు.
శ్రీలంక దేశంలో 2022 సంవత్సరంలో ఆహారాలు, మందులు, వంటగ్యాస్, ఇంధనం వంటి నిత్యావసరాల కొరత ఏర్పడింది. తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని శ్రీలంక ఎదుర్కొంది. ప్రజలు నిరసనలు చేయడంతో అప్పటి అధ్యక్షుడు గోటబయ రాజపక్స అధ్యక్ష పదవికి రాజీనామా చేసి దేశం విడిచి పారిపోయాడు.

## ఓదెల లో మౌలిక సదుపాయాల కోసం తాసిల్దారికి వినతి పత్రం

**ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 23(అక్షరం న్యూస్)**

ఓదెల గ్రామానికి మౌలికమైన వసతులు కల్పించాలని ఓదెల తాసిల్దారు బి యాకన్న. కు వినతిపత్రం ఇచ్చిన తాటికొండ కృష్ణమాచార్యులు
ఈ సందర్భంగా కృష్ణమాచార్యులు మాట్లాడుతూ ఓదెల మండలానికి సరి అయినటువంటి బస్సు సౌకర్యం లేక ఆలయానికి వచ్చే భక్తులు మండలానికి వచ్చే వివిధ పనుల మీద తాసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని అదేవిధంగా మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే ఉపాధ్యాయులకు ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు ఇబ్బందికరంగా ఉందని హుజురాబాద్ నుండి కరీంనగర్ నుండి ఉదయం 8 గంటలకు బస్సులు వచ్చే విధంగా చూడాలని దాని వలన రవాణా సౌకర్యం మెరుగుపడే విధంగా చర్యలు తీసుకోవాలని గత 2006లో నిర్మాణం చేసిన తాసిల్దార్ భవనం పూర్తిగా శిథిలమై పరిస్థితికి ఏర్పడడంతో నూతన భవనం ఏర్పాటు చేయాలని అదేవిధంగా మండల కేంద్రంలో మండల కేంద్రానికి నలు దిక్కుల రహదారులు నిర్మాణం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఓదెల తారకరామ కాలనీ నుండి కొల్లూరు వరకు మిగిలిపోయిన రోడ్డును పూర్తి చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని కోరడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో తాటికొండ వెంకటేశ్వర్లు తాటికొండ కృష్ణమాచార్యులు తోపాటు తదితరులు పాల్గొన్నారు



# సన్నాళ్లకే ముగ్గు చూపిన రైతులు

**జిల్లాలో రికార్డు స్థాయిలో సన్న రకం వరి సాగు**

**2,09,562 ఎకరాల్లో 1,72,879 ఎకరాల సన్నాలే!**

**ఈ సీజన్ నుంచే క్వింటాలుకు రూ. 500**

**ప్రభుత్వంపై రూ. 178.92 కోట్ల భారం**



**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 23(అక్షరం న్యూస్)**

జిల్లాలో ఈ వానాకాలం సీజన్‌లో రైతులు ఎక్కువగా సన్న రకం వరి పంటనే సాగుచేశారు. ఈ సీజన్ నుంచి 32 సన్న రకాల వరిసాగు చేసే రైతులకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో జిల్లాలో మున్నెన్నడూ లేని వి?ధంగా ఈ సీజన్‌లో సన్నాలను సాగు చేశారు. సన్నాలను కొనుగోలు చేయడం వల్ల ప్రభుత్వంపై అదనంగా 178 కోట్ల 92 లక్షల రూపాయల భారం పడనున్నది. ఈ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 2,09,562 ఎకరాల్లో రైతులు వరి సాగు చేయగా, ఇందులో దొడ్డు రకం వరి 36,676 ఎకరాల్లో సాగు చేయగా, సన్న రకం 1,72,879 ఎకరాల్లో సాగు చేశారు. అంటే 78.79 శాతం సన్న రకం పంటను సాగు చేశారు. గతంలో సన్న రకం వరి ధాన్యం సాగు 35 శాతానికి మించలేదు. ఈసారి రికార్డు స్థాయిలో సన్నాలను రైతులు పండిస్తున్నారు. ఎక్కువగా బీపీటీ, సాంబమశూరి, జైశ్రీరాం, చిట్టి ముత్యాలు తదితర రకాల వరి ధాన్యాన్ని సాగు చేశారు. జిల్లా వ్యాప్తంగా సాగు చేసిన వరి సాగు వల్ల 4 లక్షల 49 వేల 554 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వస్తుందని, ఇందులో దొడ్డు రకం 91 వేల 700 టన్నులు, సన్న రకం 3 లక్షల 97 వేల 615 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖాధికారులు అంచనా వేశారు. సన్న రకం ధాన్యం దిగుబడిలో 10 శాతం తిండి అవసరాలకు పోనూ 3 లక్షల 57 వేల 853 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మొత్తం కేంద్రాలకు వస్తే మాత్రం క్వింటాలుకు 500 రూపాయల చొప్పున 178 కోట్ల 92 లక్షల రూపాయల బోనస్ భారం ప్రభుత్వంపై పడనున్నది. ఈ ఏడాదికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరల ప్రకారం కామన్ రకం వరి ధాన్యం క్వింటాలుకు 2300 రూపాయలు కాగా, గ్రేడ్ ఏ రకం 2,320 రూపాయలు. అయితే సన్న రకం ధాన్యాన్ని కామన్ గ్రేడ్ కిందనే తీసుకుంటున్నారు. దీంతో చాలా మంది రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకంటే ఎక్కువగా బహిరంగ మార్కెట్‌లోనే విక్రయించుకుంటున్నారు. ఈసారి సన్న రకం సాగు పెరగడంతో బహిరంగ మార్కెట్‌లో డిమాండ్ అంతంత మాత్రంగానే ఉండనున్నది. ప్రభుత్వమే క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇవ్వనుండడంతో 2,800 రూపాయలు రానున్నాయి. ఎకరానికి 20 క్వింటాళ్ల ధాన్యాన్ని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే 10 వేల రూపాయలు రానున్నాయి. ఈ లెక్కలను అంచనా వేసే రైతులు జిల్లాలో అధికంగా సన్నరకం ధాన్యాన్ని పండిస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు 2800 రూపాయలకు పైగా ధర పలికితినే వారికి విక్రయించేందుకు మొగ్గు చూపుతారు. లేదంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.47 కోట్ల టన్నుల ధాన్యం దిగుబడులు రానున్నాయని, ఇందులో 80లక్షల టన్నుల ధాన్యం కేంద్రాలకు రానున్నదని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. రైతులకు బోనస్ ఇచ్చేందుకు 2,500 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయిస్తూ శుక్రవారం జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

**జనవరి నుంచే**

**రేషన్ కార్డులపై సన్న బియ్యం..**

రేషన్ షాపుల ద్వారా సన్న రకం బియ్యం సరఫరా చేసేందుకు ప్రభుత్వం రైతులతో సన్న రకాలను ప్రోత్సహిస్తున్నది. వానాకాలం సీజన్‌లో రైతులు పండించిన సన్న రకం పంటను క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చి కొనుగోలు చేయనున్నది. ఆ ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లింగ్ చేసి నిల్వ చేయనున్నారు. వచ్చే జనవరి నుంచి రేషన్ కార్డులపై ఇచ్చే బియ్యాన్ని సన్నవి ఇవ్వనున్నారు. ఇప్పటివరకు దొడ్డు రకం బియ్యం ఇస్తున్నారు. ఈ బియ్యాన్ని తీసుకుంటున్న వినియోగదారులు వందకు 60 శాతం మంది ఆ బియ్యాన్ని బయట మార్కెట్‌లో విక్రయించుకుంటున్నారని గమనించిన ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తేనే వాటిని తిండి అవసరాలకు వినియోగించుకోనున్నారని, ప్రజలపై బియ్యం భారం పడకూడదని సన్న రకం వరి ధాన్యం సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది.

జిల్లాలోని మండలాల వారీగా వరి సాగు వివరాలు ఎకరాల్లో

**క్రమ సంఖ్య వివిధ మండలాల్లో దొడ్డు రకం సన్న రకం అధికారులు తెలిపిన పూర్తి వివరాలు**

1. **కమాన్‌పూర్ 3470397073**
2. **మంథని 312179121822**
3. **ముత్తారం 171139511412**
4. **రామగిరి 01093510935**
5. **ఎలిగేడు 11551178112937**
6. **జూలపల్లి 5000838913390**
7. **ఓదెల 65931431120905**
8. **పెద్దపల్లి 1182838928508**
9. **శ్రీరాంపూర్ 8161846619282**
10. **సుల్తానాబాద్ 758815917 23505**
11. **అంతర్గాం 128739865273**
12. **ధర్మారం 13279984523125**
13. **పాలకుర్తి 75582559010**
14. **రామగుండం 523752380**

జిల్లా వ్యాప్తంగా మొత్తం దొడ్డు రకాల వరి సాగు

మొత్తం 36676 172879 209562 సాగు చేశారు

# తెలంగాణ ఉద్యమకారులు కళాకారులు తరలిరండి....!





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, సెప్టెంబర్ - 23 (అక్షరం న్యూస్):**

సోమవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశమునకు కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి అధ్యక్షతన జరిగిన సమావేశమునకు ముఖ్య అతిథులుగా కళా సంస్థల న్యాయ సలహాదారులు టీజేసీ నియోజకవర్గ ఇన్చార్జ్ నేరెళ్ల తిరుమల్ గౌడ్ కళా సంస్థల సలహాదారుడు టీజేఏసీ రాజన్న జిల్లా అధ్యక్షుడు బొజ్జ కనకయ్య, జిల్లా సంస్కృతి కళా సంస్థల సమైక్య గౌరవాధ్యక్షులు ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులు బొడ్డు రాములు, రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారుల విభాగం జిల్లా కో కన్వీనర్ బుర్రి శంకరయ్య, కనపర్తి హన్మాండ్లు, బొడ్డు నారాయణ, మానువాడ లక్ష్మీనారాయణ, మారుపాక శంకర్, గుమ్మడి రాజేశం గౌడ్, చిలుముల రమేష్ చారి, వేములవాడ నృత్య కళానికేతన్ సేవ సంస్థ డాన్స్ మాస్టర్ గంగ శ్రీకాంత్, మహిళా కోలాట బండ పెల్లి సభ్యురాలు లక్ష్మి మిద్దె రాములు కలాపీఠం కోశాధికారి మిద్దె వినీత్, జిల్లా సమైక్య సభ్యులు మామిళ్ళ సత్తయ్య, వేదిరే రవి గౌడ్, ఎర్ర రవిరాజు, బోయినపల్లి మండల సాంస్కృతిక కళా సంస్థ అధ్యక్షులు మొగులోజీ లక్ష్మీరాజ్యం, చెందుర్తి మండల సాంస్కృతిక కళా సమస్త సమస్య అధ్యక్షులు దొంగరి లక్ష్మీరాజ్యం, నుత్య కళానికేతన్ సభ్యులు హేగ్గరి సత్యనారాయణ రావు, బెంద్రం తిరుపతిరెడ్డి, వంగల శ్రీధర్, అన్నార హరీష్, కళాకారులు తదితరులు పాల్గొన్నారు ముందుగా గాయకులు మిద్దె వినీత్ ఉద్యమ గీతంతో ప్రారంభించనైది అనంతరం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ ఈనెల 27న అనగా శుక్రవారం రోజున జరుగు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఘన సన్మాన సభకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు అధ్యక్షతన జరుగు సమావేశమునకు వేదిక పేరు కొండ లక్ష్మణ్ బాపూజీ ప్రాంగణం హరిహరా కళాభవన్ సికింద్రాబాద్ నందు కార్యక్రమమునకు 33 జిల్లాలకు చెందిన ఉద్యమకారులు రచయితలు కవులు కళాకారులు కళాబృందాలు మహిళా కోలాట కళాకారులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిస్తూ కళాకారుల కళా ప్రదర్శనల అనంతరం కళాకారులందరికీ సత్కారంతోపాటు ప్రశంస పత్రం అందజేయ బడును అని తెలియజేస్తూ ఉద్యమా కారులకు కళాకారులకు ఇచ్చిన హామీలను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని కోరుతూ ఉద్యమకారులు కళాకారులందరూ శుక్రవారం ఉదయం 10 గంటలకు హరిహర కళాభవన్ కు చేరుకోవాలని తెలియజేశారు సమావేశానికి విచ్చేసిన కళాకారులందరికీ ఉద్యమకారులందరికీ భోజన సదుపాయాలు ఏర్పాటు చేయనైనది తెలియజేశారు మనమందరం రాష్ట్ర కమిటీ ఆదేశాన అనుసరించి తప్పకుండా పాల్గొనాలని ఇట్టి సమావేశమును విజయవంతం చేయాలని కోరుచున్నాము.

# ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబరు-23 అక్షరం న్యూస్**

ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని స్థానిక సంస్థల జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి కలిసి పాల్గొన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి సంబంధిత శాఖలకు జిల్లా కలెక్టర్ కేటాయించి ప్రజల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (27) దరఖాస్తులు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన పి.ఊపేందర్ ఎస్సీ కార్పొరేషన్ కింద సబ్సిడీపై ఆటో మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఈడీ ఎస్సీ కార్పొరేషన్ అధికారిక రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామానికి చెందిన ఎం.మల్లా రెడ్డి తన ఇంటిని దౌర్జన్యంగా కూలగొట్టి ఆక్రమించుకోవడానికి తనను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కు రాస్తూ వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు. రామగుండం లోని కృష్ణ రామగుండం లోని కృష్ణ నగర్ కాలనీవాసులు ఏ.రాజేశం కృష్ణానగర్ లో ఎన్టిపిసి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న గల్లీలో 30 అడుగుల రోడ్డును ఆక్రమించి అక్రమ నిర్మాణం చేశారని, దీనివల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇట్టి అక్రమ నిర్మాణాన్ని జిల్లా టాస్కోర్స్ కమిటీ , రామగుండం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించేలా తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా రామగుండం మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.


పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామానికి చెందిన ఏ.లలిత తనకు 50% ఫిజికల్ డిసేబిలిటి ఉందని, తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఓదెల మండలం గుంపుల గ్రామానికి చెందిన ఏ.బుచ్చమ్మ తమకు గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ లో ఉచిత విద్యుత్తు రావడం లేదని, కరెంట్ బిల్లు కూడా అధికంగా వస్తుందని, తన భర్త అనారోగ్యంతో ఉన్నారని, అధిక బిల్లు చెల్లించలేకపోతున్నామని తమకు గృహ జ్యోతి పథకం వర్తింపజేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎస్ఈ ట్రాన్స్ కో అధికారికి రాస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## ఇంచార్జి కమిషనర్ ను నియమించండి.

**- మహ్మద్ రఫీక్.**

**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), సెప్టెంబరు 23, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ పట్టణం లోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,బి.ఆర్.ఎస్.మైనారిటీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ రఫీక్ వాపోయారు, జనన మరణ సర్టిఫికెట్లు, వితంతు పింఛన్లు, ఉచిత కరెంటు పథకాలు తదితర సేవలు కమిషనర్ లేని కారణంగా అందడం లేదని అన్నారు.ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వెంటనే ఇంచార్జి కమిషనర్ ను నియమించాలని మహ్మద్ రఫీక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ కు సోమవారం రోజు ఫిర్యాదు చేశారు.



## సెక్రటరీ నుండి రాష్ట్ర అధ్యక్షుడిగా...

## అంచెలంచెలుగా ఎదిగిన బాలుసాని మణిదిప్



**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 23 (అక్షరం న్యూస్)**

బాలసాని మనిదిప్ సమయా సుపుర్తితో అలుపెరుగని నాయకత్వంతో అంచలంచలు ఎదిగి అనేక సమాజ సేవ చేసిన బాలసాని మణిదీప్ పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం శివపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు జనరల్ సెక్రటరీ నుండి టీడ్సా తెలంగాణ డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైనాడు బాలసాని మణిదీప్ అంచెలంచెలుగా ఎదిగారు. 2003 డిసెంబర్ 15 వ తేదిన బాలుసాని కిషన్ - శ్రూతి దంపతుల పెద్ద కూమరుడు బాలుసాని మణిదిప్. బాల్యం సుల్తానాబాద్ లో విద్యను అభ్యసించి, ఇంటర్మీడియట్ కరీంనగర్ లో పూర్తి చేసి ప్రస్తుతం నిజామాబాద్ జిల్లాలో దంత వైద్యం చదువుతున్నాడు.చిన్న తనం నుంచి బాలుసాని మణిదిప్ కి రాజకీయాల పై ఆసక్తి, 2022 లో డెంటల్ స్టుడెంట్స్ జనరల్ సెక్రటరీగా ఎన్నికయ్యన బాలుసాని మణిదిప్, తిరిగి 2023 లో వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికయ్యారు. బుక్స్ డొనేషన్ లో కీలకంగా వ్యవహరించిన బాలుసాని కి తెలంగాణ వేక్ అప్ అవార్డు లభించింది. అనేక మంది విద్యార్థులను అసోసియేషన్ లో నామినేట్ చేసిన బాలుసాని మణిదిప్ ఈ సంవత్సరం ఫిబ్రవరిలో 27 లో తేదిన తన వైస్ ప్రెసిడెంట్ స్థానానికి రాజీనామా చేసి తెలంగాణా డెంటల్ స్టుడెంట్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసి మొదటి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికై , నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన కొంత కాలంలో మంచి గుర్తింపు వచ్చింది. అనేక ఉచిత క్యాంపులతో, వర్క్ షాప్ నిర్వహిస్తుమన్నారు. నిత్యం డెంటల్ స్టుడెంట్స్ సమస్యల పరిష్కారం కోసం పని చేస్తు.విద్యర్థులకు అందుబాటులో ఉంటూ రెండవ సారి కూడా బాలుసాని మణిదిప్ తిరిగి అధ్యక్షుడుగా ఏకగ్రీవ తీర్మానం ఆమోదం జరిగింది ఇలా అంచెలంచెలుగా సెక్రటరీ నుండి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎదిగారు. బాలసాని మణిదీప్ డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైనందుకు పెద్దపల్లి ప్రజా ప్రతినిధులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు వెలివేతాయి

## షి టీం,అవగాహన సదస్సు నిర్వహణ.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),సెప్టెంబరు 20, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ వాణీ జూనియర్ కళాశాలలో రామగుండం సి.పి.ఆదేశాల మేరకు సోమవారం రోజు విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించారు.అందులో భాగంగా షీ.టీం ఇన్చార్జి ఏ.ఎస్.ఐ మల్లన్న మహిళల భద్రత,ఆన్లైన్ మోసాలు, ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తా తో పాటు జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ.టీం.నిరంతరంగా ఉంటారని తెలిపారు. మహిళలు, విద్యార్థులు, ఆకతాయిల నుంచి ఇబ్బందులు ఎదురైతే భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు.ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ. టీం సిబ్బంది సురేష్ తో పాటు కళాశాల సిబ్బంది , విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- ఆర్.జి -3 ఏరియా జి.ఎం**



**రామగిరి పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 23 అక్షరం న్యూస్**

ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షిస్తూ, పర్యావరణాన్ని కాపాడుకోవాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.రామగుండం-3 అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని సెంటినరీ కాలనీలో గల సింగరేణి పార్క్ లో సోమవారం నిర్వహించిన స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమంలో భాగంగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు ప్రభుత్వ రంగ సంస్థలలో ఈ నెల 16వ తేదీ నుండి అక్టోబర్ 31 వ తేదీ వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా ఈ పార్కులో వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు కలిసి సుమారుగా 75 వివిధ రకాల పండ్ల మొక్కలను నాటారన్నారు. ఈ క్యాంపెయిన్ లో భాగంగా వివిధ గనులు, విభాగాలలోని కార్యాలయాలు, నివాస ప్రదేశాలతో పాటు పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఎస్వోటుజిఎం జి.రఘుపతి, ఫైనాన్స్ విభాగం ఎజిఎం పి.శ్రీనివాసులు, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, అధికారులు జె.రాజశేఖర్, బి.వి.సత్యనారాయణ, ఐలయ్య, రాజేంద్రప్రసాద్, కళ్యాణ్, ఆర్.రాజేశ్వరి, గుర్రం శ్రీహరి, పి.రాజేశం, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన మాట తప్పిన ప్రభుత్వం



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 23 అక్షరం న్యూస్**

ఎన్నికల సమయంలో మధ్యాహ్న భోజన కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పదివేల రూపాయల గౌరవ వేతనం ఇస్తాం అని హామీ ఇచ్చి మాట ప్రభుత్వం మాట తప్పిందని మధ్యాహ్న భోజనం కార్మిక సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు దసరా సెలవుల అనంతరం అక్టోబర్ 15 తారీకు నుండి సమ్మె తప్పదని స్పష్టం చేశారు ఏఐటీయూసీ మధ్యాహ్న భోజన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్ అనంతరం వారు మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నిర్వహిస్తున్న కార్మికుల చేత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెట్టి చాకిరి చేయిస్తున్నాయని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 18 సంవత్సరాల క్రితం ఢిల్లీలో ధర్నా నిర్వహించి అప్పుడు ఉన్న ప్రభుత్వాలకు తెలుపుతే కార్మికుల వేతనాన్ని 1000 రూపాయలుగా నిర్ణయించింది కేంద్రం 600 రాష్ట్రం 400 కలిపి వెయ్యి రూపాయల వేతనంగా నిర్ణయం చేసిందని మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించినప్పుడే కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం 7.5 రేట్లు పెంచాలి అని నిర్ణయం చేసింది కానీ అడపా తడప మెస్ బిల్లలు పెంచుతూ గౌరవ వేతనం పెంచడం మాత్రం మరిచిపోయిందని మార్కెట్ రేట్లకు అనుగుణంగా రేట్లు పెంచకపోవడం వలన దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజనం సక్రముగా అందడం లేదు అలాగే మధ్యాహ్న భోజనం నిర్వహిస్తున్న కార్మికులకు ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క విధంగా గౌరవ వేతనం చెల్లిస్తున్నారు అని అన్నారు కేరళలో కార్మిక చట్టాలు అమలు అవుతున్నందున అక్కడి కార్మికులకు దాదాపుగా 22 వేల రూపాయలు గౌరవేతనం అందుతుందని ఆంధ్రప్రదేశ్లో 3000 అనేక సమ్మెల అనంతరం తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం 2000 పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిందని అనంతరం ఎలక్షన్ కోడ్ వచ్చినందున గత్యంతరం లేని పరిస్థితిలో మధ్యాహ్న భోజన విధులలో చేరాం అని అన్నారు ఆ సమయం లో ఎలక్షన్ ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేకమంది కాంగ్రెస్ నాయకులు మీరు చేస్తున్న ధర్నా సమ్మెలు న్యాయబద్ధమైనవి మా ప్రభుత్వం వస్తే కచ్చితంగా 10,000 రూపాయలను మీకు గౌరవ వేతనంగా ఇస్తాము అని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి నేడూ హరే రామ హరే కృష్ణ స్వచ్ఛంద సంస్థకు అప్పజెప్పుడన్ని విడ్డూరంగా ఉంది అన్నారు సుప్రీంకోర్టు గైడ్లైన్స్ మధ్యాహ్న భోజనం ప్రారంభం అప్పుడే తెలిపింది ఈ మధ్యాహ్న భోజన పథకం స్థానికులకు ఇస్తే ఉపాధి కలుగుతుందని అలాగే స్థానికంగా వంటలు చేసి రుచికరమైన భోజనం అందించడం వలన మంచి ఫలితాలు ఉంటాయని తెలిపింది దానికి విరుద్ధంగా స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చి 22 సంవత్సరాలుగా 54,000 మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని వారి మధ్యాహ్న భోజన కార్మికుల పొట్ట కొట్టకూడదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అని తెలిపారు దసరా సెలవుల లోపు 12 తేదీ వరకు మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవేతనం పెంచని పక్షంలో దసరా సెలవుల అనంతరం అక్టోబర్ 15 నుండి రాష్ట్రవ్యాప్త మధ్యాహ్న భోజన కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజనం నిలిపివేసి సమ్మెకు సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వానికి తెలిపారు

# కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం.

**పాత టెండర్ ఎస్ఎస్సి ఏజెన్సీని రద్దు చేయాలి,, జీవో నెంబర్ 60 ని అమలు చేయాలి, మారేడు శివశంకర్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి.**

**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 23(అక్షరం న్యూస్ )**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా జనరల్ ఆస్పత్రి కార్మికులకు పాత టెండర్ను ఎస్ ఎస్ సి ఏజెన్సీ రద్దుచేసి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని నాగర్ జిల్లా ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం ప్రజా,కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు (బ్లాక్ డే)సందర్భంగా నాలుగు లేబర్ కోడులరద్దు చేయాలని, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన తెలియడం చేయడం జరిగింది,, జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు ఈ సందర్భంగా మారేడు శివశంకర్ మాట్లాడుతూ 2017 నుంచి ఏరియా ఆసుపత్రికి ఎస్ఎస్సి ఏజెన్సీ కాంట్రాక్టర్ తీసుకున్నాడు, అప్పటినుంచి ఇప్పటివరకు ఏరియా హాస్పిటల్ 35 మంది కార్మికుల తోటే వ్యక్తి చాకిరి చేయించుకుంటున్నాడు, జిల్లా జనరల్ ఆస్పత్రికి మారినప్పుడు 150 మంది కార్మికులు పనిచేయాలి,కానీ 35 మందితోనే పని చేయించుకుంటున్నాడు, పాత టెండర్ ప్రకారం ఒక్కో కార్మికురాలికి 7600 రూ,, ఇస్తూ కాలం వెళ్ళదిస్తున్నాడు, 60 జీవో నెంబర్ ప్రకారం, 13000 పైబడి ఇవ్వాలి, కానీ ఎస్ఎస్సి ఏజెన్సీ కాంట్రాక్టర్ వెంకటేశ్వర్లు కోర్టులో కేసు వేయడం ద్వారా ఆసుపత్రి కార్మికుల పరిస్థితి దినదినానికి గండంగా మారింది, కాంట్రాక్టర్ పై ఎన్నోసార్లు కలెక్టర్లు, డీఎంహెచ్వో, జనరల్ ఆస్పత్రి సూపర్డెంట్, గత ప్రభుత్వ ప్రజాప్రతినిధులకు, ఎన్నోసార్లు, ఇప్పుడున్న ప్రజాప్రతినిధులకు చెప్పడం జరిగింది, ఆసుపత్రి కార్మికుల బతుకులు మాత్రం మారలేదు, పాత అటెండర్ ను రద్దుచేసి కొత్త టెండర్ ద్వారా కార్మికులను పెంచాలి అదేవిధంగా జీతాలను కూడా పెంచాలి,2019లో వేతనాల కోడ్ , 2020లో ఐఆర్ కోడ్, ఓఎస్వెచ్ కోడ్, సామాజిక భద్రతా కోడ్ మొత్తం నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో ఆమోదించింది.అంతకు ముందున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను తెచ్చి బిజెపి ప్రభుత్వం కార్మికవర్గ హక్కులను విదేశీ-స్వదేశీ పెట్టుబడిదారులకు కట్టబెట్టి కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టం చేసిందని పార్లమెంట్లో ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చలు జరపకుండా యాజమాన్యాలకు కొమ్ము కాసి గత నాలుగు సంవత్సరాలుగా ఈ లేబర్ కోడ్లు రద్దు చేయాలని రెండుసార్లు దేశవ్యాప్త సమ్మెలు, సమరశీల ఉద్యమాలు జరిగినప్పటికీ బిజెపి ప్రభుత్వం లెక్క చేయలేదు. 2024 పార్లమెంట్ ఎన్నికల సందర్భంలోనూ వామపక్షాలు, ప్రతిపక్ష పార్టీలు దేశవ్యాప్తంగా ఈ లేబర్ కోడ్లను వ్యతిరేకించినప్పటికీ బిజెపి కార్మికవర్గానికి ద్రోహం చేయడానికే నిశ్చయించుకున్నది. దేశంలో ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో ఈ




లేబర్ కోడ్లకు సంబంధించిన రూల్స్ రూపొందించబడ్డాయి. కొన్ని రాష్ట్రాల్లో అమల్లోకి తెస్తున్నారు. ఈ పూర్వరంగంలో కార్మికవర్గ హక్కులకు ఉరి తాళ్ళుగా మారిన ఈ లేబర్ కోడ్లను దేశ వ్యాప్తంగా కార్మికవర్గం, రైతాంగం వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 23న "బ్లాక్ డే" పాటించాలని కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు నిర్ణయించాయి.యూనియన్ పెట్టుకునే హక్కు సమ్మె హక్కు, పని గంటలు, అక్రమ తొలగింపులు, మహిళా కార్మికుల హక్కులు, ఆరోగ్యం, సంక్షేమం తదితర అనేక ప్రాథమిక హక్కులకు భంగం కల్గించే ఈ లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని,దేశంలో అవలంభించిన ఆర్థిక విధానాలు, వ్యూహాత్మక అమ్మకాలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ వంటి అనేక చర్యలతో కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు బలహీనపడుతున్నాయి. ప్రభుత్వరంగాన్ని ఆధారం చేసుకొని విదేశీ, స్వదేశీ బహుళజాతి సంస్థలు లక్షల కోట్ల రూపాయలు లాభాలను ఆర్జిస్తున్నాయి. భారతదేశ స్వావలంబనను బిజెపి ప్రభుత్వం తూట్లు పొడిచింది. ప్రభుత్వరంగం లో రోజురోజుకీ ప్రైవేటు కన్నా ఎక్కువైపోయింది దీంట్లో ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేక రోడ్డు మీద పడే పరిస్థితి తయారయింది. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాం.లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో శిరీష,,నాగమణి, బాలమణి, మణెమ్మ,జ్యోతి, సుల్తాను, నిరంజన్, యాదగిరి, శేఖర్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్షరం న్యూస్ :**

పట్టణంలోని చర్ల రోడ్డులో ఉన్నటువంటి అక్షయ ఫంక్షన్ హాల్ నందు ఈరోజు కొర్రాజుల గుట్ట స్కూల్లో( నన్నపనేని మోహన్ స్కూల్)10 వ తరగతి 1990-91 సంవత్సరంలో చదువుకున్నటువంటి విద్యార్థినీ విద్యార్థులు 33 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు, ఈ యొక్క కార్యక్రమానికి తోటి విద్యార్థిని, విద్యార్థులు హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, ఏలూరు, భీమవరం, ఖమ్మం, సుమారు వందమంది ఈ యొక్క కార్యక్రమానికి పాల్గొన్నారు, యొక్క అపూర్వక కలయికను ఉద్దేశించి విద్యార్థినీ, విద్యార్థులు, చాలా సంతోషం గా ఉందని 33 సంవత్సరము తర్వాత కలవడం ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థిని, విద్యార్థులు వారి యొక్క సంతోషాన్ని ఆనంద పరవశమై వ్యక్తపరిచినారు, ఈ యొక్క కార్యక్రమంలో చీకట్ల శరత్ బాబు, సిద్ధాంతపు వాసు, ఎర్రం శెట్టి పరశురాం, పంద సత్యానంద్, దేగల కిరణ్ కుమార్, కామెర్ల రవి, కటారి కృష్ణారావు, బర్ల ప్రభాకర్, కడాలి నాగరాజు, కుంచాల సదానందం, కిలిమి రామ్మోహన్ రెడ్డి, శ్రీపాద పావని, గోవ్వాల కనకదుర్గ, సత్య అనంతలక్ష్మి, నీలిమ, రాజ్యలక్ష్మి, సూర్య ప్రభ, స్వర్ణ లత, లలిత, కనక శ్రీ, సరస్వతి, పద్మజ, ఒగ్గు సంపత్ కుమారి, గంజి నాగ వెంకటలక్ష్మి, రామలక్ష్మి, ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగో సారి మోసగించేందుకే... "జమిలి".

**మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావు**
**ఉత్సాహభరిత వాతరంలో కొనసాగుతున్న శాఖా మహాసభలు...**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 23 /అక్షరం న్యూస్ :**

గత ఎన్నికలలో మతం పేరుతో విభజించి రాజకీయ లబ్ధి పొందిన మోది భవిష్యత్తులో జరిగే ఎన్నికలలో జమిలీ పేరుతో మరోసారి ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమవుతున్నారని మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మీడియం బాబురావు ఆరోపించారు.సోమవారం పట్టణంలోని భూపతి రావు కాలనీ శాఖా మహాసభ సందర్భంగా నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి మీడియం బాబురావు హాజరై మాట్లాడుతూ పది సంవత్సరాల కాలంలో దేశాన్ని అధోగతి పాలు చేసిన మోడీ విధానాలు ప్రజలకి అర్థమవుతున్నాయని గుర్తించిన మోదీ భవిష్యత్తులో జరిగే ఎన్నికలలో జమిలి పేరుతో మరోసారి మోసం చేసేందుకు సిద్ధమవుతున్నారని అన్నారు. మణిపూర్ రాష్ట్రం తగలపడుతుంటే కనీసం ఒక్కసారి కూడా ఆ ప్రాంతాన్ని సందర్శించని మోదీ వుక్రీన్ రష్యా యుద్ధాన్ని ఆపుతారని కాషాయ మూకలు చెప్పటం విడ్డూరమని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సైతం ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి హైడ్రా తో కాలాన్ని వెళ్లబుచ్చుతుందని అన్నారు. హైడ్రా పేరుతో కబ్జాలు చేసిన ధనికుల ఇండ్లను ఆస్తులను కూల్చి వేస్తే అభ్యంతరం లేదుగానీ ఆ పేరుతో పేద ప్రజల ఇండ్ల జోలికి వస్తే సిపిఎం కచ్చితంగా అడ్డుకుంటుందని హెచ్చరించారు. రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలలో భద్రాచలం పంచాయతీ కూడా ఒకే పంచాయతీగా ఎన్నికల నిర్వహించాలని తద్వారానే భద్రాచలం అభివృద్ధికి ఆస్కారం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. సిపిఎం గ్రామ శాఖ మహాసభలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతున్నాయని మూడు సంవత్సరాల కాలంలో జరిగిన లోపాలను సరిదిద్దుకుంటూ ప్రజా సమస్యలపై భవిష్యత్తులో జరిగే పోరాటాలకు ఈ మహాసభలు వేదికలుగా నిలుస్తున్నాయని బాబురావు స్పష్టం చేశారు. ఈ



కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట్ రామారావు అధ్యక్షత వహించగా పార్టీ పతాకాని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి ఆవిష్కరించారు అనంతరం అమరవీరుల చిత్రపటానికి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఈ మహాసభలో భూపతి రావు కాలనీ శాఖ కార్యదర్శిగా జి జీవనజ్యోతి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు సున్నం గంగా కార్యదర్శి వర్గ సభ్యులు సంతోష్ కుమార్ లీలావతి డి సీతాలక్ష్మి జీవనజ్యోతి స్థానిక నాయకులు రాయల రాములు కాపుల రవి అప్పాయమ్మ నిర్మల సౌదామని తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి బియ్యం అందచేసిన పోచమ్మ యూత్ సభ్యులు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -23(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని సుభాష్ నగర్ లో ఇటీవల పర్స రాజయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందడం తో వారి కుటుంబ సభ్యులను పోచమ్మ యూత్ సభ్యులు పరామర్శించారు వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందచేశారు మృతుని కుటుంబ సభ్యులు యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేశారు . ఈ కార్యక్రమంలో పోచమ్మ యూత్ సభ్యులు పాల్గొన్నారు

## చెరువును తలపించిన గుంపుల ప్రభుత్వ పాఠశాల



**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 23(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని గుంపుల ప్రభుత్వ పాఠశాలలో ఎస్సారెస్పీ నీరు చేరి చెరువును తలపించింది శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ కాలువ నీరు అధికంగా రావడంతో కాలువలో అనేకమైనటువంటి చెత్త చెదారం ప్లాస్టిక్ వస్తువులు అధికమవడంతో నీళ్లు వచ్చే కల్వర్టుకు జామ అవడంతో అధికంగా నీరు కాలువ పై నుండి ప్రభుత్వ పాఠశాలలకు ప్రవేశించాయి ఉదయాన్నే పాఠశాలకు వచ్చిన విద్యార్థులు నీళ్లను చూసి ఒక్కసారిగా అవ్వక్కయ్యారు పాఠశాల ఆవరణంలోనే గ్రామపంచాయతీ భవనం అంగన్వాడి సెంటర్ ఉన్నాయి ఉదయాన్నే అంగన్వాడి సెంటర్ కి వచ్చే చిన్న పిల్లలు పాఠశాలకు వచ్చే విద్యార్థులు పాఠశాలలో ఉన్న నీరు చూసి భయభ్రాంతులకు గురయ్యారు వెంటనే అధికారులు స్పందించి కెనాల్ లో ఉన్న చెత్తను పూర్తిగా తొలగించి పాఠశాల ఆవరణంలో ఉన్న నీటిని తొలగించిన గ్రామపంచాయతీ సిబ్బంది

# కావురి హిల్స్ పార్క్ లో అక్రమ కట్టడాలను కూల్చిన హైడ్రా.

**ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హైడ్రా హెచ్చరించింది.**

**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 23 అక్షరం ప్రతినిధి**

మాదాపూర్ డివిజన్ పరిధిలో హైడ్రా దూసుకెళ్తోంది. అక్రమ కట్టడాలను కూల్చివేస్తోంది. మధ్యలో కొద్ది రోజులు గ్యాబ్ ఇచ్చిన హైడ్రా ఆదివారం నుంచి మళ్లీ కూల్చివేతలు ప్రారంభించింది. సోమవారం మాదాపూర్ లోని అక్రమ నిర్మాణాలను కుల్చివేసింది. కావురి హిల్స్ పార్క్ స్థలంలో ఉన్న అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేయించారు. ఎలాంటి ఘటనలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్తు మధ్య కూల్చివేతలు పూర్తి చేశారు. కావూరి హిల్స్ పార్క్ లో ఉన్న స్పోర్ట్స్ అకాడమీపై గత కొంతకాలంగా ఫిర్యాదులు రావడంతో హైడ్రా అధికారులు చర్యలు తీసుకున్నారు.

**అక్రమ నిర్మాణాలపై పంజా విసురుతున్న హైడ్రా.**

అక్రమ నిర్మాణాలను తోలగించి చోట కావురిహిల్స్ పార్క్ అని బోర్డు కూడా పెట్టారు. కాగా.. కావురి హిల్స్ అసోషియషన్ నుంచి 25 సంవత్సరాలు తమకు లీజుకు ఇచ్చిందని స్పోర్ట్స్ అకాడమీ నిర్వాహకులు చెబుతున్నారు. గడువు ముగియకముందే నిర్మాణాలు తొలగించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఆదివారం హైడ్రా అమీన్ పూర్ తో పాటు కూకట్ పల్లి లో కూడా అక్రమ నిర్మాణాలను కూల్చివేసింది. అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పటేల్ గూడ, కిష్టారెడ్డిపేట ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను కబ్జా చేసి నిర్మించిన నిర్మాణాలను పడగొట్టింది. ఉదయం 6 గంటల నుంచి రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి 3 ప్రొక్లైనర్ల సహాయంతో భారీ పోలీసు బందోబస్తుల నడుమ కూల్చివేతలు చేపట్టారు. రాత్రి వరకు కూల్చివేతలు సాగాయి. కిష్టారెడ్డిపేటలో 3 అపార్ట్మెంట్లను హైడ్రా



కూల్చివేసింది. బాహుబలి జంబో బుల్డోజర్ తో ఐదు అంతస్తుల భవనాన్ని కూల్చి వేసింది. ఎవరు కూడా కబ్జా చేసి భవన నిర్మాణాలు చేపట్టకూడదని హైడ్రా స్పష్టం చేసింది. ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించింది.

## విద్యుత్ షాక్ తో మృతి చెందిన కుటుంబాలకు చెక్కుల పంపిణి




**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -23(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండల కేంద్రంలోసెస్ కార్యాలయంలో ఇటీవల విద్యుత్ షాక్ తో మరణించిన పశువుల యజమానులకు చెక్కులను ముస్తాబాద్ మండల సెస్ డైరెక్టర్ సంధుపట్ల అంజిరెడ్డి అందచేసారు ముస్తాబాద్ లో చెవుల గోపయ్య , రెండు గోర్లు కరెంట్ షాక్ తో మరణించడంతో రు 14 వేల రూపాయల విలువ గల చెక్కు గూడెం గ్రామానికి చెందిన గంగమద్రి సత్తయ్య బర్రె ఇటీవలే కరెంట్ షాక్ తో మరణించడంతోవారికి రు 40 వేల రూపాయల విలువ గల చెక్కు అందచేశారు బాధితులు సెస్ వారికీ కృతజ్ఞతలు తెలియచేశారు ఈ కార్యక్రమంలో ఏఈ విష్ణు తేజ , సెస్ సిబ్బంది పాల్గొన్నారు


## ప్రభుత్వ విప్ ను కలసిన నూతన మార్కెట్ కమిటీ పాలక వర్గం

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -23(అక్షరం న్యూస్ )**

వేములవాడ లో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ, పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు ఆధ్వర్యంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను ఇటీవలనూతనంగా నియమితులైన పోతుగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సయ్య నూతన పాలకవర్గం సోమవారం ఆయన ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ కి ను తన పాలకవర్గ సభ్యులు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఆది శ్రీనివాస్ కూడా నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. భవిష్యత్తులో పాలకవర్గం పటిష్టంగా పనిచేసి ఆదర్శంగా నిలవాలని ఆయన కోరారు.చై ర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లుగా అవకాశం కల్పించినందుకుగాను ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి వైస్ చైర్మన్ వెలుముల రామిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జల రాజు, సీనియర్ నాయకులు కొండం రాజిరెడ్డి,మాజీ ఎంపిటిసి గుండెల్లీ శ్రీనివాస్, కే కే యువసేన రాష్ట్ర అధ్యక్షులు ఆరుట్ల మహేష్ , సీనియర్ నాయకులు అన్నం శ్రీధర్ ,ముచర్ల శ్రీను ,సిరిసిల్ల ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ మీడిదొడ్డి భాను , ముత్యాల దేవేందర్ గ్రామ శాఖల అధ్యక్షులు గంత రాజు, కోమురెల్లి తదితరులు పాల్గొన్నారు



## కొండకల్ శంకర్ గౌడ్ కు నివాళి... !



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 23 అక్షరం ప్రతినిధి**

గచ్చిబౌలి డివిజన్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర మలి దశ ఉద్యమకారులు, అప్పటి శేరిలింగంపల్లి ఇంచార్జి తన రాజకీయ గురువులు కీర్తిశేషులు కొండకల్ శంకర్ గౌడ్ అన్న 10 వ వర్ధంతి సందర్భంగా నేడు ఖాజాగూడ లోని గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు నివాళులు అర్పించిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా .ఈ కార్యక్రమం లో అంజమ్మ ,దార్గుపల్లి నరేష్ ,రమేష్ గౌడ్ ,అనిల్ సింగ్ ,తిరుమల్లేష్ ,ఖాదర్ ఖాన్ , తాహెర్ ,మాధవి , సుగుణ ,బురాన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తికి రిమాండ్

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -23(అక్షరం న్యూస్ )**




అక్రమంగా రేషన్ బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న ఓ వ్యక్తిని రిమాండ్కు తరలించిన ఘటన ముస్తాబాద్ పోలీస్స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్స్పెక్టర్ గణేష్ వివరాల ప్రకారం నామపూర్ చెందిన గట్టయ్య పోలీస్స్టేషన్ పరిధిలోని రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయిస్తూ వ్యాపారం చేస్తున్నాడు.ఇటీవల నమోదు అయినా పిడీఎస్ బియ్యం 8కేసులలో గట్టయ్య ఉండడం తో . రిమాండ్కు తరలించినట్లు ఎస్ ఐ తెలిపారు

## రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించండి

**మంత్రి సీతక్కను కోరిన ఎమ్మెల్యే: మదన్ మోహన్**

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 23/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి నియోజకవర్గ పరి ధిలోని వివిధ గ్రామాలు తండాలలో రోడ్ల ని ర్మాణాలు రహదారుల మరమ్మత్తుల కోసం 244 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరుతూ మంత్రి సీతక్క కు ఎమ్మెల్యే మద న్మోహన్ వినతి పత్రం అందించారు సోమ వారం హైదరాబాదులోని సచివాలయంలో మంత్రిని కలిసి నియోజకవర్గంలోని అభి వృద్ధి పనులపై చర్చించారు



# ఎస్ బిఐటి ని సందర్శించిన జెఎన్‌టియు బృందం..





**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 23 (అక్షరంన్యూస్)**
అటానమస్ హెరీదాను దక్కించుకున్న యస్.బి.ఐ.టి. కళాశాలను తదనుగుణంగా పాటిస్తున్న ప్రమాణాలను ప్రత్యక్షంగా సందర్శించటం ఆనందాన్ని కలిగించినట్లు జె.యన్.టి.యు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం కళాశాలను సందర్శించిన జె.యన్.టి.యు బృందం వరద బాధిత విద్యార్థులను, సిబ్బందిని పరామర్శించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతోను, సిబ్బందితోను వారు ముఖాముఖీ ముచ్చటించారు. ఈ విద్యాసంవత్సరంలో 100 శాతం ప్రవేశాలు సాధించటం లో కళాశాల మేనేజ్మెంట్ మరియు అధ్యాపకులు కీలక పాత్ర వహించినట్లు వారు తెలిపారు. తదనంతర కార్యక్రమంలో వరద బాధిత విద్యార్థులకు, సిబ్బందికి నిత్యావసర వస్తువులను, ఆర్థిక సహాయాన్ని అందించారు. కళాశాలలో ఈ విద్యా సంవత్సరం ప్లేస్మెంట్స్ పొందిన విద్యార్థులను వారు ప్రత్యేకంగా అభినందించారు. కళాశాలలోని ల్యాబ్స్ మరియు ఇతర మౌలిక సదుపాయాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ్ కుమార్ కళాశాల ప్రొఫైల్ ను వారికి వివరించి, కళాశాల అటానమస్ హెూదాకు సహకరించిన యూనివర్శిటికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. న్యాక్ 'ఏ ప్లస్' మరియు అటానమస్ హెూదాను దక్కించుకున్న తరువాత మొట్టమొదటి సారి తమ కళాశాలను సందర్శించిన జె.యన్.టి.యు. బృందానికి కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి కృతజ్ఞతలు తెలియచేసారు. ఇంకా ఒక విద్యా సంవత్సరం మిగిలి ఉండగానే ప్లేస్మెంట్స్ సాధించిన విద్యార్థులను బృందానికి పరిచయం చేసారు. ఉద్యోగాలు సాధించటంలో కళాశాల అందించిన వివిధ శిక్షణా కార్యక్రమాలను వారికి వివరించారు. ఈ సందర్భంగా జె.యన్.టి.యు. రిజిస్ట్రార్ మరియు ప్రొఫెసర్ను కళాశాల చైర్మన్ మెమెంటోలతో సత్కరించారు. కళాశాలను సందర్శించిన జె.యన్.టి.యు. బృందంలో ప్రొఫెసర్ రవీందర్ రెడ్డి,

ప్రొఫెసర్ వెంకటేశ్వరరెడ్డి మరియు ప్రొఫెసర్ రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా" కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, ప్రొ" గంధం శ్రీనివాసరావు, డా" కృష్ణకాంత్, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా" జె. రవీంద్రబాబు, డా" యన్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) సెప్టెంబర్ 23 :** నియోజకవర్గంలో లింగాల ఘనపూర్ మండలం చీటూరు గ్రామానికి చెందిన గడ్డం ఎల్లమ్మ, యం.డి. హస్నామద్, గడ్డం రాములు ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించారు. అలాగే నెల్లుట్ల గ్రామానికి చెందిన బండి రాములమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుందారం గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న బ్రిడ్జి రొడ్డును మరియు నెల్లుట్ల గ్రామంలోని స్మశాన వాటికకు వెళ్లే దారిలో గల బ్రిడ్జిని జనగామ జిల్లా అదనపు జాయింట్ కలెక్టర్ పింకేష్ తో కలిసి పరిశీలించారు. సంబంధిత అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే వెంటనే వర్షాలకు దెబ్బతిన్న బ్రిడ్జ్ లకు మరమ్మత్తులు చేపట్టి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గుడి వంశీచందర్ రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధరణి సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుంది

### కొత్తకొండ వీరన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ కోదండరాం





**హనుమకొండ/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 23(అక్షరం న్యూస్):**
ధరణిలో తలెత్తిన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఎమ్మెల్సీ ఆచార్య కోదండరాం అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ వీరభద్ర స్వామిని సోమవారం ఆయన దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో కిషన్ రావు వీరభద్ర స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని చెప్పారు. ధరణి సమస్యలపై 160 గ్రామాల్లో అధ్యయనం చేశామని, ధరణిపై శిక్షణా తరగతులు నిర్వహించి 23 తప్పులను గుర్తించినట్లు తెలిపారు. ధరణిలో ఎక్కువగా ఎంట్రీ లోపాలు జరిగాయని, సాదా బైనామాల కింద కొన్న భూములే ఎక్కువగా ఉన్నాయని ఆయన అన్నారు. పేద ప్రజల భూమి హక్కుల పరిరక్షణకు ధరణిలో మార్గం లేదన్నారు. కొత్త బిల్లులో అందుకు అనుగుణంగా మార్పులకు అవకాశం కల్పిస్తూ పేద ప్రజల భూమి రక్షణకు అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. చెరువుల్లో అక్రమ కట్టడాలను కుల్చివేస్తున్న హైడ్రా వ్యవస్థ సరేందేనని, ఆర్ ఓ ఆర్ బిల్లును తయారు చేసే విషయంలో సమగ్రంగా చర్చలు జరుపుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఆలయ ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఎమ్మెల్సీ కోదండరాంకు వినతి పత్రం అందజేశారు. ప్రతినెల ఒకటవ తేదీన అర్చకులు జీతాలు తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇందులో జేఏసీ నాయకులు ద్యాగల సారయ్య, చెప్యాల ప్రకాష్, కాశిరెడ్డి ఆదిరెడ్డి, డాక్టర్ ఎదులాపురం తిరుపతి, మాట్ల వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

## సింగరేణి కార్మికులకు,కాంట్రాక్టు కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వయి కాంగ్రెస్స్ సీనియర్ నాయకులు దీటి బాలరాజ్‌లి

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 23 పెద్దపల్లి జిల్లా**



సింగరేణి చరిత్రలో మొదటిసారిగా సింగరేణి కార్మికులతో పాటు కాంట్రాక్టు కార్మికులకు 5000 రూపాలు దసరా బోనస్ ప్రకటించడం చాలా సంతోషం గా ఉందని ఐ ఎన్ టి సి నాయకులు జనగాం శ్రీనివాస్ ఓరుగంటి కృష్ణ అధ్యక్ష తన సోమవారం 5 ఇంక్లైన్ కాంట్రాక్ట్ కార్మికులు,మహిళా కార్మికులు ముఖ్యమంత్రి రేవంతు రెడ్డి ,ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్ బాబు,ఎంపీ వంశీ కృష్ణ,రామగుండము ఎమ్మెల్యే రాజఠాకూరు మక్కాన్ సింగ్ ల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.కాంగ్రెస్ సీనియర్ నాయకులు దీటి బాలరాజ్ ముఖ్య అతిధిగా పాల్గొని వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎప్పుడు కూడా కాంటాక్ట్ కార్మికులను పట్టించుకున పాపన పోలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కార్మికులతో పాటు కాంట్రాక్టు కార్మికులకు ఇవాళ దసరా బోనస్ ప్రకటించడం చాలా సంతోషమని ఇంకా రాబోయే కాలంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ ఈ ప్రాంత అభివృద్ధి తో పాటు కార్మికుల,కర్షకుల,అభివృద్ధి కి ఎల్లపుడు కృషి చేస్తారని తెలిపారు,ఇంకా ఈ కార్యక్రమం లో పాల్గొన్న మహిళా కాంట్రాక్టు కార్మికురాలు నేరుగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ గారి తొ ఫోన్ లో మాట్లాడుతూ వారి సంతోషాన్ని పంచుకున్నారు ,గతం లో ఎప్పుడు కూడా మాకు ఒక పైసా కూడా బోనస్ ఇవ్వలేదని మీరు గెలిచాక మా అందరిని గుర్తు పెట్టుకొని మాకు బోనస్ ఇపించడం మాకు చాలా ఆనందనము గా ఉందని కృతజ్ఞతలు తెలిపారు,ఇంకా ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ఉలంగుల రమేష్,మోయిను సన్నీ,తుమ్మల చంద్రశేఖర్ గౌడ్,చిగురు సాయి,అజీమ్ అధిక సంఖ్యలో కాంటాక్ట్ కార్మికులు పాల్గొన్నారు

## సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి

### జలాలు సాగర్ ఆయకట్టు కు అందించాలి..

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు




**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 23 (అక్షరంన్యూస్)**
కల్లూరు:- ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు పరిధిలో సత్తుపల్లి మధిర వైరా నియోజకవర్గాల పరిధిలో పంటలకు సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలు అందించి ఎండిపోతున్న పంటలను కాపాడాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.సోమవారం కల్లూరు మండలం లో పలు గ్రామాల్లో సాగర్ ఆయకట్టు పరిధిలో ఎండిపోతున్న పంటలను తెలంగాణ రైతు సంఘం బృందం పరిశీలించింది ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఇటీవల కురిసిన అతి భారీ వర్షాలకు సాగర్ ఎడమ కాలువ గండ్లు పడి 24 రోజులు దాటిన మరమ్మతులు సకాలంలో పూర్తి చేయకపోవడం తో సాగర్ ఆయకట్టు పరిధిలో పంటలు ఎండిపోయి తీవ్రంగా రైతులు నష్టపోయే పరిస్థితి నెలకొంది అని అన్నారు, వరి పంట కాపాడుకోవడానికి రైతులు అపర భగీరథ ప్రయత్నాలు చేస్తున్నారు అని కిలోమీటర్ల దూరం నుంచి ఆయిల్ ఇంజిన్ ఉపయోగించి నీరు పంటకు అందించే ప్రయత్నం చేస్తున్నారు అని ఇప్పటికీ 20 శాతం పంటలు ఎండిపోయాయి ఉన్న 80 శాతం పంటలు ఎండిపోకుండా కాపాడాలి అంటే సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలు సాగర్ ఆయకట్టు పరిధిలో పంటలకు యుద్ధప్రాతిపదికన అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తన్నీరు కృష్ణార్జున్ రావు, తెలంగాణ రైతు సంఘం కల్లూరు మండల అధ్యక్షులు సామినేని హనుమయ్య, వీరభద్రం, వెంకటేశ్వరరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు ఏ.ఆర్ .బిల్లులను ఇప్పించాలి ...

### గత ప్రభుత్వ హాయంలో నిర్వహించిన...కంటి వెలుగు 2 కు సంబంధించిన ఏఆర్ బిల్లులను తక్షణమే అందించాలి... పలువురు ఆప్టోమెట్రిస్టులు డిప్యూటీ కలెక్టర్ వినతి..

**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 23 (అక్షరంన్యూస్)**



కంటి వెలుగు ఏ.ఆర్ .బిల్లులను ఇప్పించాలి ...గత ప్రభుత్వ హాయంలో నిర్వహించిన కంటి వెలుగు 2 కు సంబంధించిన ఏఆర్ బిల్లులను తక్షణమే అందించాలని పలువురు ఆప్టోమెట్రిస్టులు సోమవారం డిప్యూటీ కలెక్టర్ కు గ్రీవెన్స్ డే నందు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అప్టో మెట్రిస్టులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కంటి వెలుగులో 12 మంది ఆప్టో మెట్రిస్టులు తమ ఏఆర్ మిషన్లను అద్దెకు ఇచ్చామని కానీ వాటి అద్దె బిల్లులు ఇంతవరకు చెల్లించకుండా తమకు అన్యాయం చేశారని అన్నారు. కంటి వెలుగు ఐదు నెలలు గాను ఒక్కొకరికి 1,25,000 డబ్బులు రావాల్సి ఉందని కానీ ఇంతవరకు తమకు చెల్లించలేదని అన్నారు రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు తమకు బిల్లులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే అధికారులు స్పందించి తమకు బిల్లులు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్టొమెట్రిస్టులు కొట్టి రవీందర్ , సాతునూరి నాగేశ్వరరావు ,సూతకాని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ప్రజావాణి..

### సమస్యలపై అర్జీలు సమర్పించిన ప్రజలు..

స్వీకరించిన ప్రత్యేకాధికారులు.. పరిష్కారానికి కృషిచేస్తామని వెల్లడి..

కాకరవాయి గ్రామానికి చెందిన...మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి సరిత

తన భూమిని అక్రమంగా ఆక్రమించారని ఇండియన్ గ్యాస్ ఓనర్ కశ్యపపై ఫిర్యాదు...

**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 23 (అక్షరంన్యూస్)**



తిరుమలాయపాలెం మండలం నుంచి సుబ్బులేడు మండలాన్ని ఏర్పాటు చేయాలని ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులుతెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక చేపట్టిన కార్యక్రమాల్లో ఒకటి ప్రజావాణి కార్యక్రమం ఒకటి ప్రజావాణి అనేది గొప్ప కార్యక్రమమని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని మండల ఎంపీడీఓ. షేక్ షీలార్ సాహెబ్ అన్నారు. తిరుమలాయపాలెం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో. షేక్ షీలార్ సాహెబ్ తహసీల్దార్ పివి రామకృష్ణ , ఎస్ఐ కూచిపూడి జగదీష్ ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. కాకరవాయి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి సరిత తన యొక్క భూమిని అదే గ్రామానికి చెందిన మరో మాజీ ఎంపిటిసి కశప్ప ఆక్రమించాడు అంటూ బాధితురాలు తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేసింది . అలాగే తిరుమలాయపాలెం మండలంలో నుంచి బ్లేడు మండలాన్ని ఏర్పాటు చేయాలని 12 గ్రామపంచాయతీలతో నూతన మండలాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రానందించిన కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్ ప్రజావాణిలో స్వీకరించిన ఆయా ఫిర్యాదులకు, ఆర్జీలకు సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కార మార్గం చూపుతారని తెలిపారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు...!

**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, సెప్టెంబర్ - 23 (అక్షరం న్యూస్):**




వేములవాడ పట్టణ పరిధిలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 73 మంది మందు బాబులు పట్టుబడగా వారిని పోలీసులు శనివారం కోర్టులో ప్రవేశపెట్టగా జడ్జి జ్యోతిర్మయి క్రింది రాసిన విధంగా జరిమానాలు విధించడం జరిగిందని వేములవాడ ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ రాజు ఒక ప్రకటనలో తెలిపారు.

ఇద్దరు వ్యక్తులు ఒక్కక్కరికి రూ. 3500/- జరిమానా.20 మందికి ఒక్కక్కరికి 2500/- రూపాయల జరిమానా.51 మందికి ఒక్కరికి 1500-/జరిమానా.వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన మందు బాబులకు ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ రాజు మాట్లాడుతూ...జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతి రోజు పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని , తాగి వాహనాలు నడిపి పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతాయి అని అన్నారు.ట్రాఫిక్ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ. రాజు వివరించారు.

## రాహుల్ గాంధీ ఆరోపణలను ఖండించిన రాష్ట్ర ఎస్సీ మోర్చా



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఇటీవల అమెరికా పర్యటనలో కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ రిజర్వేషన్ల విషయంలో భారత ప్రధాని నరేంద్ర మోడీని అవమానించడం సిగ్గుచేటని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎస్సి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్సీ మోర్చా పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ పానుగంటి మధు అన్నారు. సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మధ్యకాలంలో అమెరికా పర్యటనలో భారతదేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉండి ప్రధాని నరేంద్ర మోడీ ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లను ఎత్తివేస్తారు అని మాట్లాడడం రాజ్యాంగానికి రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా ఉందని వారన్నారు అలాగే జవహర్లాల్ నెహ్రూ నుండి ఇప్పుడి రాహుల్ గాంధీ వరకు అంబేద్కర్ గారిని ఇలాగే అవమాన పరుస్తున్నారని వారు అన్నారు ఇప్పటికైనా 57 సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వంలో అంబేద్కర్ గారికి భారతరత్నం ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు అటల్ బిహారీ వాజ్పేయి ప్రభుత్వం ఏర్పడగానే గౌరవ అంబేద్కర్ గారికి భారతరత్న ప్రకటించారని వారు గుర్తు చేశారు అంబేద్కర్ గారు కాంగ్రెస్ పాలనలో ఎంతో అవమానాల పాలు కావడం జరిగిందన్నారు అలాగే కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ పై ఒక సామాన్య వ్యక్తిని పోటీలో పెట్టి అంబేద్కర్ ని కాంగ్రెస్ పార్టీ వారు ఓడించడం జరిగిందని గుర్తు చేశారు రాహుల్ గాంధీ భారత దేశ ప్రజలకు అంబేద్కర్ కి క్షమాపణ చెప్పాలని వాళ్ళు హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్సి మోర్చా పెద్దపల్లి జిల్లా కోఆర్డినేటర్ జక్కుల నరహరి అలాగే మాజీ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ పెద్దపల్లి రవీందర్ మాజీ జిల్లా కార్యదర్శిలు మూగిరి రాజు మహావాది రామన్న సుళువ లక్ష్మీ నరసయ్య సీనియర్ నాయకులు సుధాకర్ కుంబాల రాజు జనగామ శివరాం ఎన్టిపిసి మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ కుమార్ తిలక్ నగర్ మండల అధ్యక్షులు గోపగాని నవీన్ గౌడ్ బూడిద రమేష్ శ్యాం పటేల్ శివ పాల్గొన్నారు.

## వలస ఆదివాసి గ్రామాలలో వైద్య శిబిరాలు....



**భద్రాద్రికొత్తగూడెం, పినపాక, సెప్టెంబర్ 23(అక్షరంన్యూస్):**

మారుమూల గ్రామాలైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని ఇప్పలగుంపు, రావిశెట్టిగూడెం, తోగ్గూడెం గ్రామాలలో సోమవారం పినపాక ప్రభుత్వ వైద్యురాలు దుర్గ భవాని ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. గ్రామస్తులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పినపాక ప్రభుత్వ వైద్యురాలు దుర్గ భవాని మాట్లాడుతూ ప్రజలందరూ పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఇండ్లలో మురికి నీరు నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు. కాచిన వేడి నీటిని తాగాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్, హెచ్ఈఓ హనుమంతు, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఎమ్మెల్ హెచ్ పి ఎస్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బస్సు సౌకర్యం కల్పించాలి

### ఆర్టీసీ అధికారులకు వినతిపత్రం



**జనగామ జిల్లా/రఘునాధపల్లి,/( అక్షరం న్యూస్) సెప్టెంబరు 23:**

ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించి ప్రజల ఇబ్బందులు తీర్చడానికి ఆర్టీసీ అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఎ మండల కార్యదర్శి పొదల లవకుమార్ అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఎస్ఎస్ఇ మండల కమిటీ ఆధ్వర్యంలో జనగామ ఆర్టీసీ డిపో అసిస్టెంట్ వే నేజర్ హుస్సేన్ కు సోమవారం మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఎఐ మండల కార్యదర్శి పొదల లవక మార్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలతో పాటు విద్యార్థులు తీ వ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రద్దు చేసిన ఇంతకు ముందు ఉన్న బండతండా, మచ్చుపహాడ్ బస్సు సర్వీస్సు వెంటనే పునరుద్ధరించడంతో పాటు మండలంలోని వెల్లి గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్ సమయంలో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండ బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎస్ఐ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఐ మండల నాయకులు కందుకూరి వంశీ తేజ. ఆర్య, రమేష్. కిరణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ రాష్ట్ర. సదస్సు పోస్టర్ ఆవిష్కరణ



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్క్ షాప్ అక్టోబర్ 27 28 తేదీలలో గోదావరిఖని నిర్వహిస్తున్నామని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ వలి తెలిపారు. సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన సదస్సు పోస్టర్ ఆవిష్కరించారు అనంతరం అక్టోబర్ లో జరిగే రెండు రోజుల సదస్సు ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నదని అన్నారు. దేశంలో రాష్ట్రంలో యువత అనుకూలమైన నిర్ణయాలు జరగడం లేదని, విద్యావంతులైన యువతకు సరైన ఉపాధి విద్య అవకాశాలు లేవని అన్నారు. ఉద్యోగాలు ఇచ్చేంతవరకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి కోసం అనేక రంగాల్లో ప్రైవేటీకరణ తగ్గించి ప్రభుత్వమే ఫ్యాక్టరీలు నెలకొల్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లోరాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ లింగం రవి ఏఐవైఎఫ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు పంజాల శ్రీనివాస్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆరెపల్లి మానస్ కుమార్ మార్కపురి సూర్య సిపిఐ నగర కార్యదర్శి కే కనకరాజ్ ఏఐవైఎఫ్ నాయకులు తాళ్లపల్లి సురేందర్ ,రేణిగుంట్ల ప్రీతం, ఆసాల నవీన్, శివ ,రణవేణి సుధీర్ కుమార్ ,కల్లపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు

# సంధ్యారాణి నేతృత్వంలో పాలకుర్తి మండలంలో బిజెపి సభ్యత్వ నమోదు





**జ్యోతి నగర్ సెప్టెంబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం పాలకుర్తి మండలంలో బిజేపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో పాలకుర్తి మండలంలోని కుక్కల గూడూర్, రామారావు పల్లి గ్రామంలో సోమవారం ప్రధానమంత్రి తలపెట్టిన భ్జ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు ఆయా గ్రామాల్లో రైతులను యువతను స్థానికులు కలిసి బిజెపి పార్టీ నియమాలు విధి విధానాలు వివరించారు. పార్టీలో చేరాలని అభ్యర్థించారు. ఈ మేరకు పలువు రు ముందుకు రాగా వారి సభ్యత్వం తీసుకున్నారు.రామగుండం నియోజకవర్గం ఇన్చార్జి కందుల సంధ్యారాణి గారు మాట్లాడుతూ....నరేంద్ర మోడీ గారు గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం నిధులతో దీపం పథకం క్రింద వంట గ్యాస్ కనెక్షన్స్ ని అందజేయడం జరిగిందన్నారు. ఒక్కొక్కరికి 6 కిలోల ఉచిత బియ్యం, రోడ్లు, డ్రైనేజీలు, స్మశాన వాటికలు, రైతు వేదికలు, ఉచిత విద్యుత్ అందించడం తో పాటుగా వృద్ధులకు ,వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు పించన్లని కేంద్ర ప్రభుత్వం నిధులతో అందజేయడం జరుగుతుందన్నారు...కరోనా టైంలో కోవిడ్ వ్యాక్సిన్ కనిపెట్టి ప్రజలకి ఉచితంగా అందజేసిన మహనుభావుడు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు.ప్రపంచ దేశాలను కాపాడిన గొప్ప వ్యక్తి మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని,అంతే కాకుండా రైతులకు రుణమాఫీ రైతుబంధు, రైతులకు యూరియా అతి తక్కువ ధరలో రైతులకు అందిస్తున్న గొప్ప వ్యక్తి మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు అని కొనియాడారు.అలాంటి మహోన్నత వ్యక్తికి మనమంతా అండగా ఉండాలని కోరారు.. భారతీయ జనతా పార్టీలో ప్రతీ ఒక్కరు సబ్యత్వం తీసుకొనే విధంగా భూత్ స్థాయి నుండి ప్రతీ ఒక్క కార్యకర్త ఇందుకు కృషి చెయ్యాలని సూచించారు..మండల పదాధికారులు వివిధ మోర్చాల పద అధికారులు బిజెపి సీనియర్ నాయకులు శక్తి కేంద్రం ఇన్చార్జిలు గ్రామ అధ్యక్షులు భూత్ అధ్యక్షులు బిఎల్ఓ లు బిజెపి కార్యకర్తలు నాయకులు గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలను చైతన్యం చేస్తూ బిజెపి సభ్యత్వం చేయించేలా పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది..

ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలకుర్తి మండల ప్రబారి పిడుగు కృష్ణ,మేరుగు నరేష్,మేడం రాజు, కోడూరి శంకరయ్య,గోపు రామన్న, ఊర వెంకటేష్,పత్తిపాక సుధాకర్,మెండ అంజి,రంజీత్,చల్ల హరిష్,మడ్డి శ్రీను, ఎనగందుల గాంధీ, ఎసులు,కోడూరు బాపన్న,దార వేణి రమ, లక్ష్మి, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జేపసీ ఆధ్వర్యంలో ఎన్టిపిసిఎల్ లేబర్ గేటు వద్ద. ప్ల కార్డులతో నిరసన



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని,4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ,కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు సెప్టెంబర్ 23 న బ్లాక్ డే పాటించాలని పిలుపులో భాగంగాఈరోజు ఎన్టిపిసి ప్లాంట్ గేట్ 2 వద్ద కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ప్లే కార్డ్స్ తో నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా సిఐటియు ప్రధాన కార్యదర్శి నాంసాని శంకర్, ఐఎఫ్టియు ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి గతంలో సాగించిన సంస్కరణలు, ప్రైవేటీకరణ విధానాలను వేగవంతం చేసి, ప్రభుత్వ రంగ సంస్థలను బడా పారిశ్రామికవేత్తలకు దారాదత్తం చేస్తుందని ఆరోపించారు.కార్మిక వర్గానికి అన్యాయం చేసే 4 లేబర్ కోడ్ ను రద్దు చేయాలని, గడువు ముగిసిన కనీస వేతన జీవో లనుసవరణ చేసి, కాంట్రాక్ట్ కార్మికులందరికీ కనీస వేతనం 26000/-రూ అమలు చేయాలని, కార్మికులకు కనీస పెన్షన్ 9000/- రూపాయలుగా నిర్ణయించాలని, అలాగే స్థానిక ఎన్టిపిసి యాజమాన్యం గతంలో చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం సీనియర్ కాంట్రాక్ట్ కార్మికులకు ప్రమోషన్ పాలసీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో జేఏసీ సంఘాల నాయకులు సిఐటియు నాంసాని శంకర్, గిట్ల లక్ష్మారెడ్డి, ఐఎఫ్టియు చిలుక శంకర్, గోదావరి యూనియన్ అట్టేపెల్లి సత్యనారాయణ, బీఆర్ఎస్ ఈ భూమయ్య, వెంకటస్వామి, నాయకులు దండ రాఘవరెడ్డి, కాదశి మల్లేష్, కే మహేందర్, దాసు, ఎండి షమీం, ఏ చంద్రమౌళి, ధరణి రాజయ్య, మల్లయ్య, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలపై నికరంగా పోరాడేది.. సిఐటియు మాత్రమే...





**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 23 (అక్షరంన్యూస్)**

దేశవ్యాప్తంగా కార్మికుల సమస్యలపై నిజాయితీగా, నిలకడగా పోరాటాలు చేసే సంఘంగా సిఐటియు కు గుర్తింపు వుంది అని, యాజమాన్యాల ఒత్తిడికి లొంగకుండా కార్మికుల ప్రయోజనాలే పరమావధిగా సిఐటియు భావిస్తుంది అని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ పేర్కొన్నారు.ఖమ్మం బైపాస్ రోడ్ పెద్ద కూరగాయలమార్కెట్ లో. సిఐటియు హమాలీ నూతన కమిటీ సమావేశంలో అయన మాట్లాడారు. ఈ సందర్భంగా బైపాస్ రోడ్ పెద్ద కూరగాయల మార్కెట్ లో కార్మికుల విశ్రాంతి హాల్ లో జరిగిన మీటింగ్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో వందల సంఖ్యలోసిఐటియు కు అనుబంధంగా వందల సంఖ్యలో రంగాలు వారిగా వివిధ సంఘాలు వున్నాయని, ప్రతి సందర్భంలోనూ కార్మికుల ప్రయోజనాలే పరమావధిగా భావించి నిజాయితీగా కార్మికుల పట్ల చిత్తశుద్ధితో పోరాటాలు నిర్వహించేది కేవలం సిఐటియు సంఘం మాత్రమే అని స్పష్టం చేశారు. ఖమ్మం బైపాస్ కూరగాయల మార్కెట్ లో వారు పడుతున్న కష్టాలకు అనుగుణంగా సరియైన వేతనం హమాలీలకు వచ్చే విధంగా తగిన పోరాటం చేస్తామని తెలిపారు. దేశంలోని ప్రతి కార్మికుడు కు నెలకు కనీస వేతనం 25 వేలు వచ్చే విధంగా రాబోయే కాలంలో కార్మిక సంఘాలను కలుపుకుని పోరాటాలు చేయబోతున్నట్లు పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వంలో సగటు కార్మికుడు కష్టాలు పడుతున్నాడు అని, వారు ఇబ్బందులు తొలగి పోవాలంటే బిజెపి విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు కోరారు. ఈ సందర్భంగా కూరగాయల మార్కెట్ హమాలీ వర్కర్స్ యూనియన్ సిఐటియు నూతన కమిటీ ను ఎన్నుకోనున్నారు.గౌరవ అధ్యక్షులు వై.విక్రమ్ ,గౌరవ సలహాదార్ అరిగే బీరప్ప, అధ్యక్షులు గొడుగు సైదులు, ఉపాధ్యక్షులు శనిగరపు శీను, ఉపాధ్యక్షులు ఆకుల ఎంకన్న ,ప్రధాన కార్యదర్శి మేడబోయిన సీతయ్య ,సహాయ కార్యదర్శి బడికె నరసింహ, సహాయ కార్యదర్శి కర్రే రమేష్ ,సహాయ కార్యదర్శి చిన్న ఇస్తారి ,కోశాధికారి వేముల సత్యనారాయణ ను ఎన్నుకోనున్నారు. ఈ కార్యక్రమంలో భుక్యా శ్రీనివాసరావు రావు, బండారు యాకయ్య, బోడపట్ల సుదర్శన్, భుక్యా ఉపేంద్ర నాయక్, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ బిక్షమయ్య ను అభినందించిన కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం /సెప్టెంబర్.23/ అక్షరం న్యూస్:**

కానిస్టేబుల్ బిక్షమయ్య శ్రద్ధతో తన విధి కర్తవ్యాన్ని నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావడం చాలా సంతోషంగా ఉందని కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. ఇటీవల హైదరాబాదులో జరిగిన వినాయక చవితి నిమర్జనం లో గుర్తు తెలియని వ్యక్తి పెద్ద కత్తితో ప్రజలను భయబ్రాంతులకు గురి చేయడంతో చాక చక్యంగా వ్యవహరించి అతని వద్ద ఉన్న కత్తిని తీసుకొని అతడిని అదుపులో తీసుకున్న బిక్షమయ్య కానిస్టేబుల్ ను సోమవారం కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ మరియు కొత్తగూడెం మూడవ పట్టణ సిఐ శివప్రసాద్ అభినందించారు. ఈ సందర్భంగా బిక్షమయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ కత్తితో ప్రజల మధ్యకు వచ్చి ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తున్న సమయంలో అక్కడే విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బిక్షమయ్య అతడిని వెంబడించి అతడి వద్ద నుండి కత్తి తీసుకొని, అతడిని అదుపులోకి తీసుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని, భవిష్యత్తులో బిక్షమయ్య మంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీఐ శివప్రసాద్, 2 టౌన్ సిఐ రమేష్, ఎస్సై రామలింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పలు ఆటల పోటీల్లో ఏన్కూర్ జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులు ప్రతిభ

**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 23 (అక్షరంన్యూస్)**

ఏనుకూరు మండల పాఠశాలల ఆటల పోటీలలో జడ్.పి.హెచ్.ఎస్ ఏన్కూర్ విద్యార్థులు బాలికల కబడ్డీ అండర్ 17, వాలీబాల్ అండర్ 17 లలో విన్నర్స్ గా, బాలుర కబడ్డీ అండర్ 17 లో రన్నర్స్ గా, బాలుర కబడి అండర్ 14 రన్నర్స్ గా, షాట్ పుట్ ,రన్నింగ్ రేస్, లాంగ్ జంప్ లలో మా పాఠశాల చెందిన విద్యార్థులు విజయం సాధించారని ప్రధానోపాధ్యాయులు



# శిక్షణను సద్వినియోగం చేసుకోండి

## -జీ.ఎం. కొప్పుల వెంకటేశ్వర్లు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 23 అక్షరం న్యూస్**

చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు.సింగరేణిలో విధులు నిర్వహిస్తూ వివిధ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగుల డిపెండెంట్ లకు కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులను ఇటీవల జారీ చేయడం జరిగినది. అందులో 54 మంది అభ్యర్థులకు మరియు ఇటీవల జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీ పోస్టుల ఖాళీలకు అంతర్గత అభ్యర్థులకు నిర్వహించినటువంటి నియామక పరీక్షలో ఎంపికైన 8 మంది అభ్యర్థులకు స్థానిక ఎం.వి.టి.సి.లో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు శిక్షణ ఉత్తర్వులను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం అదృష్టమని, సంస్థ ఇచ్చేటటువంటి శిక్షణ ను సద్వినియోగం చేసుకొని,

ఉద్యోగంలో చేరిన తరువాత క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని అన్నారు. అంతేకాకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా విధి నిర్వహణలో ఎలాంటి ప్రమాదాలకు తావివ్వకుండా అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ భద్రతతో విధులు నిర్వహించాలని, ఎం.వి.టీ.సి శిక్షణ పూర్తయిన వెంటనే ఇచ్చిన గడువులోపు విధులలో చేరాలని అన్నారు. సింగరేణి సంస్థ లో ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించడానికి ప్రస్తుతం చాలా అవకాశాలు ఉన్నందున, దీనిని సద్వినియోగం చేసుకొని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసమే కాకుండా వారి కుటుంసభ్యుల కోసం కూడా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. కావున ప్రతి ఉద్యోగి సింగరేణి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. తదుపరి జి.ఎం. కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో ఒక అభ్యర్థికి కారుణ్య నియామక పత్రాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్వోటుజీఎం బి.సత్యనారాయణ, ఎం.వి.టి.సి. మేనేజర్ మల్లన్న, డి.పి.ఎం. గుర్రం శ్రీహరి, డి.ఎస్.ఇ. శ్రీనివాస్, బోధకుడు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# పేరు మార్పు నిర్ణయం ఉపసంహరించుకోవాలి

## -ఆర్యవైశ్యుల డిమాండ్



**జఫర్ గడ్,సెప్టెంబర్23, అక్షరంన్యూస్ :**

తెలుగు విశ్వవిద్యాలయానికి ఉండబడిన పొట్టిశ్రీరాములు పేరును రాష్ట్రప్రభుత్వం తొలగించడం సమంజసం కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే పేరు మార్పు నిర్ణయాన్ని ఉపసంహరించు కొని పొట్టి శ్రీరాములు పేరును యథాతదంగా ఉంచాలని డిమాండ్ చేస్తూ మండల ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించి తహసీల్దార్ కు వినతీపత్రం అందచేసారు.అనంతరం జిల్లా,మండల స్థాయి ఆర్యవైశ్య సంఘం నాయకులు చిట్టిమళ్ళ కృష్ణమూర్తి,రేవూరి రమేష్ మాట్లాడుచూ..దేశంలో భాషా సంయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు మార్గం చూపిన మహానుభావుడు పొట్టి శ్రీరాములు అని వారు పేర్కొన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టీడీపి ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ లోనితెలుగు విశ్వ విద్యాలయం నకు పొట్టి శ్రీరాములు పేరు పెట్టడం జరిగిందన్నారు.ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు పేరు మార్చి,రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బ తీసిందని వారు విమర్శించారు.ఆర్యవైశ్యుల ఆగ్రహానికి గురికాకముందేప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు బోనగిరి శ్రవణ్ కుమార్,సీతారాములు బజ్జురి మణికాంత్,అంచురి యుగంధర్,గందె సోమన్న రాజయ్య సంతోష్ శ్రీధర్ సుధీర్ దొడ్డరాజు వేణుగోపాల్ వెంకన్న శ్రీను హరి శంకర్ అమర్ నాగరాజు సతీష్ సుధాకర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మినీ ట్యాంక్ బండ్ పై స్వచ్ఛ్ సర్వేక్షన్ స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం




**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 23 అక్షరం న్యూస్**

స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ ఎల్లమ్మ గుండమ్మ చెరువు వద్ద శ్రమదానం అలాగే ప్రగతి నగర్ కిషన్ బాగ్ హిందూ స్మశానవాటిక నందు వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది మినీ ట్యాంక్ బండ్ పై చెత్త మరియు ప్లాస్టిక్ కవర్లను ఏరివేసి చెట్లను నాటడం జరిగింది కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), సెప్టెంబరు 23:**

ఆనారోగ్యంతో మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ఎల్లవేళలా నీ కు అండగా ఉంటామని సహచర బాల్య మిత్రులు స్నేహానికున్న మిన్న.. లోకానా.. ఏది లేదురా' అని నిరూపించుకుంటూ స్నేహితుడి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించిన సంఘటన మండలంలోని మండేలగూడెం గ్రామంలో సోమవారం మం చోటుచేసుకుంది. మండలంలోని మండేలగూడెం గ్రామానికి చెందిన గాదె నర్సింగం (43) ఈ నెల 15న ఆనారోగ్యంతో మృతి చెందాడు. స్నేహితుడిఅకాల మరణ వార్త తెలుసుకున్న మండలంలోని ఖిలాషాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1996-97 ఆ విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న సహచర మిత్రులు స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు మిత్రులందరి దగ్గరి నుండి సేకరించిన రూ.80 వేలను మృతుడి కూతురు గాదె రవళి పేరు. మీద సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా పోస్టాఫీసులో ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు. కార్యక్రమంలో పెండ్లి వెంకట రెడ్డి, రాజశ్రీ పాల్గొన్నారు.

# దుష్ప్రచారాలను కార్మికులు నమ్మవద్దు



**గత ప్రభుత్వం లాగా కాకుండా పారదర్శకంగా లాభాల ప్రకటన**

**ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవి రావు**

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 23 అక్షరం న్యూస్:**

లాభాల వాటాలపై వస్తున్న దుష్ప్రచారాలను కార్మికుల నమోదు అని ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవి రావు అన్నారు.. సోమవారం అర్జీ త్రి డివిజన్ ఓసిపి 2 లో ఏఐటీయూసీ ఆర్ జి త్రీ బ్రాంచ్ సెక్రటరీ ఎం ఆర్ సి రెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.వాటా స్థూల లాభాల నుండి కాకుండా నికర లాభాల నుండి మాత్రమే ప్రకటిస్తారు. ఈసారి గత ప్రభుత్వం లాగా కాకుండా పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతో స్థూల లాభం ప్రకటిస్తూ కంపెనీ కార్మికుల వెల్ఫేర్ కోసం, ఇన్వెస్ట్మెంట్ కోసం, ప్రతి సంవత్సరం లాగానే కొంత పక్కన పెట్టి నికర లాభాలను ప్రకటించడం వలన. బాగా చదువుకున్నమని కొంతమంది పనికిరాని సంఘాలు వారి ఉనికి కోసం కార్మికులను పక్క తోవ పట్టించే ప్రయత్నంలో గందరగోళం సృష్టించడానికి ఏఐటీయూసీని బదనాం చేయడానికి 4701 కోట్ల లాభాలు వస్తే 2412 కోట్లు ఏ విధంగా ప్రకటించి 796 కోట్ల రూపాయల్ని కార్మికులకు లాభాలు పంచుతారు అని దుష్టచారం చేస్తున్నారు. మరి గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు గత సంవత్సరం 4 కోట్ల లాభాలు చెప్పి 2222 కోట్ల రూపాయలను 32 శాతంగా ఎందుకు పంచారు అప్పుడు ఇంకా రెండు వేల కోట్ల రూపాయలు ఎక్కడికి పోయినట్టు. మరి అప్పుడు 68 మిలియన్ టన్నులు తీస్తే 4000 కోట్లు వచ్చినాయి ఇప్పుడు 70.2 మిలియన్ టన్నులు తీస్తే 3 మిలియన్ టన్నులకు ఎంత తేడా ఉంది రెండు కోట్ల రూపాయలు అధికంగా ఎలా వస్తాయి ఒక్కసారి ఆలోచించాలని కార్మిక సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో అమర కొండ పోచం, దొంతుల శ్రీనివాస్, ఎం వెంకటేశ్వర్లు, అనపర్తి రాజయ్య, నరేష్, లక్ష్మణ్, రామ్మూర్తి, సదానందం, పోలు కనకయ్య ఏఐటీయూసీ నాయకులు,కార్యకర్తలు, శ్రేయోభిలాషులు మరియు కార్మిక సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కామ్రేడ్ ఏచూరి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలి ..




**సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు**

**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 23 (అక్షరంన్యూస్)**

ఆదర్శ నేత కామ్రేడ్ ఏచూరి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని, పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు అన్నారు. సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శుల సమావేశం స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో పట్టణ కార్యదర్శివర్గ సభ్యురాలు మచ్చా మణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీలో పేరుకుపోయిన స్థానిక సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేయాలని అన్నారు. మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం పడకవేసిందని, ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు, మురుగు నీటి గుంటలు పెరిగాయని, డ్రైనేజీ కాలువల్లో ప్లాస్టిక్ కవర్లు, చెత్తా అడ్డుపడి మురికి నీరు రోడ్ల మీదికి, ఇండ్లలోకి వస్తుందని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మున్సిపాలిటీ అధికారులు పారిశుద్ధ్యం మెరుగు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, కార్యదర్శివర్గ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, బొంతు సమత, కమిటీ సభ్యులు హరి వేంకటేశ్వరరావు, గుడిమెట్ల రజిత, కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్ రావు, అనుమోలు రామారావు, రాచబంటి బత్తిరన్న, గుమ్మా నరసింహారావు, పారుపల్లి శ్రీనాథ్ బాబు, సంక్రాంతి పురుషోత్తం, బెజవాడ వీరభద్రం, తోట కృష్ణవేణి, మాడపాటి రామారావు, పాపగంటి రాంబాబు, ఓర్పు సీతారాములు, వడ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు.

# లాభాల ప్రకటనపై నల్ల బ్యాడ్జీలతో నిరసన



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 23 అక్షరం న్యూస్:**

**సింగరేణికి సంస్థకు 2023/24 ఆర్థిక**

సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం మరియు ప్రాతినిధ్య, గుర్తింపు సంఘాల మోసపూరిత లాభాల ప్రకటనపై తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ ఆదేశాల మేరకు అర్జీ త్రీ ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం ఆర్ జి 3 డివిజన్ ఓసిపి -2, ఏఎల్పి ఎస్ అండ్ పి సి డిపార్ట్మెంట్ నందు నందు ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయడం జరిగింది ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మరియు సింగరేణిలో ప్రాతినిధ్య గుర్తింపు సంఘాల కార్మికులకు పూర్తిస్థాయి లాభాలలో అనగా 4701 కోట్ల రూపాయల నుండి 33 శాతం లాభాల వాటా ఇవ్వాలని లేనిచో కలిసి వచ్చే సంఘాలతోటి కార్మికులను చైతన్యపరిచి ఆందోళన ఉధృతం చేస్తామని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం హెచ్చరిస్తా ఉంది ఈ కార్యక్రమంలో నాయకులు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పింగిలి సంపత్, కమిటీ నాయకులు దేవ శ్రీనివాస్, ఇసంపెల్లి రమేష్, పాశం శ్రీనివాస్ రెడ్డి, వివి గౌడ్ పిట్ సెక్రటరీలు దాసరి మల్లేష్ వేముల రవిశంకర్ దేవరకొండ తిరుపతి సందీప్ సురేష్ వెంకటేష్ మహేష్ సదానందం హరిహరన్ సందీప్ మహేష్ శ్రీనివాస్ సంతోష్ రాజు గౌడ్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# సాఫీగా సాగిన ప్రజావాణి




జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్) సెప్టెంబరు 23: ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి అధికారులు ఆశించిన స్థాయిలో స్పందన రాకపోవడం తో చప్పగా సాగింది. ప్రజావాణికి వచ్చిన 8 దరఖాస్తులు వ్యవసాయ భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం వచ్చినవే ఉన్నాయి. కొన్ని సంవత్సరాల నుండి రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతన్న తనకున్న 34 గుంటల వ్యవసాయ భూమికి ఇప్పటి వరకు పట్టాదారు పాస్ పుస్తకం రాలేదని మండేలగూడెం గ్రామానికి చెందిన పొన్నాల శ్రీశైలం వాపోయాడు

# మహిళను వేధించిన కేసులో యువకుడు రిమాండ్

**హనుమకొండ/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 23(అక్షరం న్యూస్):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళను వేధింపులకు గురిచేస్తున్న యువకునిపై పోలీసులు కేసు నమోదు చేసారు. సోమవారం వంగర ఎస్సై జి.దివ్య తెలిపిన వివరాల ప్రకారం ఓ మహిళ తనను, ఓ యువకుడు వేధిస్తున్నట్లు వంగర పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు. బాధిత మహిళ ఫిర్యాదుతో మండలంలోని రత్నగిరి గ్రామానికి చెందిన చిట్టెంపెల్లి అనిల్ అనే యువకుడిని అరెస్టు చేసారు. మహిళను వేధించిన నిందితునిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై దివ్య హెచ్చరించారు.

# అర్హులందరికీ ప్రభుత్వం పంట రుణం మాఫీ చేస్తోంది



హైదరాబాద్: (అక్షరంన్యూస్)

అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసిన విషయం తెలిసిందే. రేవంత్ సర్కార్ మొత్తం మూడు దశల్లో రుణమాఫీ ప్రాసెస్ కంప్లీట్ చేయగా.. కొన్ని అనివార్య కారణాల వల్ల కొందరు రైతులకు రుణమాఫీ జరగలేదు. ఈ క్రమంలో రుణమాఫీ కాని రైతులకు మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక సూచన చేశారు.ఇవాళ (సెప్టెంబర్ 23) కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో మంత్రి పొన్నం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీ కాని రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అర్హులందరికీ ప్రభుత్వం పంట రుణం మాఫీ చేస్తోందని చెప్పారు. ఇప్పటి వరకు రుణమాఫీ కాని రైతులు గ్రామాల్లో ఏఈఓలకు సమాచారం ఇవ్వాలని కీలక సూచన చేశారు. ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్తామని హామీ ఇచ్చిన పొన్నం.. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నియోజవర్గ అభివృద్ధిలో భాగంగా రోడ్ల నిర్మాణం, మరమత్తులు, బ్రిడ్జీల నిర్మాణానికి రూ.60 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఇంకా అవసరం ఉంటే రెండవ విడతలో మంజూరు చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో రోడ్డు సౌకర్యం లేని గ్రామం ఉండకూడదన్నదే తమ లక్ష్యమని అన్నారు.

## కావూరి హిల్స్‌లోకి హైడ్రా ఎంట్రీ..!



హైదరాబాద్: (అక్షరంన్యూస్)

పేదలు, సంపన్నులు అనే తేడాలేకుండా హైడ్రా ముందుకు సాగుతోంది. ఇవాళ కావూరి హిల్స్?లోకి ఎంట్రీ ఇచ్చింది హైడ్రా.. కావూరి హిల్స్ పార్కు స్థలంలో నిర్మించిన స్పోర్ట్స్ అకాడమీ షెడ్లను అధికారులు నేలమట్టం చేశారు.కావూరి హిల్స్ అసోసియేషన్ ఫిర్యాదు మేరకు హైడ్రా రంగంలోకి దిగింది. ఇవాళ ఉదయం అకాడమీ నిర్మాణాలను కూల్చేశారు. అనంతరం అక్కడ కావూరిహిల్స్ పార్కు అని బోర్డు ఏర్పాటు చేశారు.మరోవైపు దీనిపై స్పోర్ట్స్ అకాడమీ నిర్వాహకులు స్పందించారు. కావూరి హిల్స్ అసోసియేషన్ తమకు 25 ఏళ్లకు లీజుకు ఇచ్చిందన్నారు. ఆ గడువు ముగియక ముందే నిర్మాణాలను అన్యాయంగా తొలగిస్తున్నారని ఆరోపించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. కోర్టు ఆదేశాలతో అక్రమ నిర్మాణాలను కూల్చివేసినట్లు స్పష్టం చేశారు. అమీన్ పూర్‌లో అర్ధరాత్రి వరకు..మరోవైపు సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు అమీన్పూర్ మున్సిపాలిటీ కిష్టారెడ్డిపేట సర్వే నంబర్ 164 లోని ప్రభుత్వ భూమిలో అర్ధరాత్రి వరకు హైడ్రా కూల్చివేతలు కొనసాగాయి. జంబో మిషన్?తో పాటు 3 జేసీబీలతో అక్రమ కట్టడాలను తొలగించారు. మొత్తం మూడో భవనాలు నేలమట్టం కావడంతో హైడ్రా, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## కబ్జా స్థలాలకు లోన్లు ఇవ్వొద్దు.. బ్యాంకర్లతో హైడ్రా



హైదరాబాద్: (అక్షరంన్యూస్)

జీహెచ్ఎంసీ పరిధిలోని చెరువులు, నాలాలపై అక్రమ నిర్మాణాలను కూల్చేస్తున్న హైడ్రా మరో ముందడుగు వేసింది. %ఖీూ%, బఫర్ జోన్?లోని నాలాలు, కుంటలను ఆక్రమించి నిర్మించి అక్రమ కట్టడాలను ఎక్కడికక్కడ నేల మట్టం చేస్తున్న హైడ్రా త్వరలో బ్యాంకర్లతో సమావేశం కానున్నట్లు సమాచారం.ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలకు లోన్లు ఇవ్వకుండా చర్యలు తీసుకోవడంలో భాగంగా ఈ సమావేశం నిర్వహించాలని హైడ్రా నిర్ణయించింది. లోన్లు రాకపోతే ఇటువంటి నిర్మాణాలకు అడ్డుకట్ట వేయొచ్చని హైడ్రా భావిస్తోంది. ఇప్పటికే కూల్చిన నిర్మాణాల్లో చాలా వాటికి బ్యాంకర్లు లోన్లు ఇస్తే కట్టినవేనని హైడ్రా తేల్చింది. అందుకే అటు నుంచి నరుక్కు రావాలని హైడ్రా డిసైడ్ అయింది.27.06.2024 న ఫిల్మ్ నగర్ కో ఆపరేటివ్ సొసైటీ, ప్లాట్ నంబర్.30 (లోటస్ పాండ్)తో అక్రమ నిర్మాణాల కూల్చివేతలను హైడ్రా మొదలుపెట్టింది. కావూరి హిల్స్ పార్కు స్థలంలో నిర్మించిన స్పోర్ట్స్ అకాడమీ షెడ్లను అధికారులు సోమవారం నాడు (సెప్టెంబర్ 23, 2024) నేలమట్టం చేశారు. కావూరి హిల్స్ అసోసియేషన్ ఫిర్యాదు మేరకు హైడ్రా రంగంలోకి దిగింది. అకాడమీ నిర్మాణాలను కూల్చేశారు. అనంతరం అక్కడ కావూరి హిల్స్ పార్కు అని బోర్డు ఏర్పాటు చేశారు.కూకట్‌పల్లిలోని నల్ల చెరువు, సంగారెడ్డి జిల్లా అమీన్?పూర్?లోని అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు ఆదివారం (సెప్టెంబర్ 22, 2024) కూల్చేశారు. మొత్తం 44 నిర్మాణాలను నేలమట్టం చేశారు. నల్ల చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్?లో ఉన్న 16 షెడ్లను హైడ్రా అధికారులు కూల్చేశారు. నల్ల చెరువు 27 ఎకరాల్లో విస్తరించి ఉండగా.. ఎఫ్?టీఎల్, బఫర్‌జోన్‌లోని ఏడు ఎకరాల భూమి కబ్జాకు గురైనట్టు అధికారులు తేల్చారు. అదేవిధంగా.. పటేల్?గూడ, కిష్టారెడ్డిపేట ప్రాంతాల్లోని 28 అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు నేలమట్టం చేశారు. వీటిలో 25 విల్లాలు, మూడు అపార్ట్?మెంట్లు ఉన్నాయి. కూల్చివేతలను అడ్డుకునేందుకు ప్రయత్నించిన వారిని పోలీసులు పక్కకు తీసుకెళ్లారు.

## గాంధీ ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత..

హైదరాబాద్: (అక్షరంన్యూస్)

గాంధీ ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఆస్పత్రిలోకి వెళ్లేందుకు యత్నించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అరెస్టు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్పత్రుల పరిశీలన కోసం బీఆర్ఎస్ అధ్యయన కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.వైద్యులైన సంజయ్, మెతుకు ఆనంద్, రాజయ్య ఇందులో సభ్యులుగా ఉన్నారు. దీంతో హాస్పిటల్ వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అధ్యయన కమిటీ చైర్మన్ మాజీ డిప్యూటీ సీఎం డాక్టర్ తాటికొండ రాజయ్యను ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో అరెస్ట్ చేశారు. దీంతో అక్కడ రాజయ్య అనుచరులు ఆందోళనకు దిగారు.. పోలీసులకు సీఎం కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆస్పత్రి వద్దకు వెళ్లిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, హైదరాబాద్ పార్టీ నగర అధ్యక్షుడు, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ను లోనికి వెళ్లేందుకు పోలీసులు అనుమతించలేదు. దీంతో ఎమ్మెల్యేలు, కార్యకర్తలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అదుపులోకి తీసుకుని నారాయణగూడ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

# జూబ్లీహిల్స్‌లోని నందగిరిలో కమర్షియల్ దందా !

**కొండను తవ్వి లోయగా మార్చి.. పక్కనే ఉన్న జూబ్లీహిల్స్ ప్లాట్ కు లింక్ చేసి..జీహెచ్ఎంసీ నుంచి ఇల్లీగల్ పర్మిషన్**

**ఆ వెంటనే కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం-అక్రమాను నిర్ధారించిన విజిలెన్స్ విభాగం -ఫిర్యాదు చేసినా జీహెచ్ఎంసీ ఆఫీసర్లు పట్టించుకుంటలేరు**

**నందగిరి సొసైటీ సభ్యుడు రాఘవాచారి -విజిలెన్స్ రిపోర్టును అమలు చేయాలి -న్యాయపోరాటం చేస్తం: ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి**

హైదరాబాద్: (అక్షరంన్యూస్)



నివాస ప్రాంతాలకే అనుమతించిన నందగిరి హిల్స్ లో కొందరు వ్యక్తులు కమర్షియల్ దందాకు తెరలేపారని ఆరోపణలున్నాయి.హెచ్ఎండీలో వేలంలో 4.7 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసిన సంస్థ దానికి ఆనుకొని ఉన్న జూబ్లీ హిల్స్ రోడ్ నంబర్ 45 లోని 860 గజాల జాగా కొని కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం చేస్తున్నారని నందగిరి సొసైటీ సభ్యుడు రాఘవాచారి తెలిపారు.ఇవాళ మాజీ ఎంపీ, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.. 'నందగిరి హిల్స్ లోని 4.7 ఎకరాల స్థలాన్ని 2012 లో హెచ్ఎండీఏ వేలం ద్వారా విక్రయించింది. వాస్తవానికి నందగిరి హిల్స్ రెసిడెన్షియల్ ప్రాంతం.. ఇక్కడ వాణిజ్య కార్యకలాపాలకు సంబంధించిన నిర్మాణాలు చేపట్టవద్దు. జీ ప్లస్ 4 వరకు మాత్రమే అనుమతి ఉంటుంది.2013లో నిబంధనల మేరకు జీప్లస్ 4కు జీహెచ్ఎంసీ అనుమతి ఇచ్చింది. ఆ తర్వాత సదరు భూమిని దక్కించుకున్న వ్యక్తి నందగిరి కొండను 100 మీటర్లు తవ్వి లోయగా మార్చేశారు. ఆ తర్వాత దానికి ఆనుకుని ఉన్న 860 చదరపు గజాల స్థలాన్ని ప్రైవేటు వ్యక్తి నుంచి కొనుగోలు చేశారు. ఆ ప్లాట్ ఫేస్ జూబ్లీహిల్స్ 45 వైపు ఉంది. దీంతో రెండింటిని కలిపేసి కమర్షియల్ కట్టడాలకు తెరలేపారు. ప్రస్తుతం ఈ 4.7 ఎకరాల్లో 115 మీటర్ల ఎత్తులో నెట్ నెట్ వెంచర్స్ వారు మెగా కమర్షియల్ కాంప్లెక్స్?ను కడుతున్నారు. కేబీఆర్ పార్కు పక్కనే ఇంత పెద్ద కమర్షియల్ కాంప్లెక్స్?కు ఎలా పర్మిషన్ ఇచ్చారంటూ మేం జీహెచ్ఎంసీ కమిషనర్ కు కంప్లయింట్ చేశాం. ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదు. విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్?మెంటుకు ఫిర్యాదు చేశాం.. వాళ్లు పరిశీలించి అక్రమమని తేల్చారు. జూబ్లీ హిల్స్ ప్లాట్ కాదని, నందగిరి ప్లాట్ లో నిర్మాణం చేపడుతున్నారని చెప్పారు.లక్షా 50 వేల స్క్వేర్ మీటర్లు దాటిన బిల్డింగ్స్ కి ఎన్విరాన్మెంటల్ పర్మిషన్ తీసుకోవాలి. కానీ వీరు పబ్లిక్ హియరింగ్ లేకుండా పాత అప్రూవల్ చూపించి కన్స్ట్రక్షన్ చేశారు. విజిలెన్స్ అధికారుల రిపోర్టును అమలు చేయాలని కోరుతూ మేం హైకోర్టును ఆశ్రయించాం.. మున్సిపల్ అధికారులకు హైకోర్టు నోటీసులు ఇచ్చింది. వివరణ ఇవ్వాలని అడిగింది. ఇప్పటికీ పనులు మాత్రం నడుస్తూనే ఉన్నాయి. దీనిపై త్వరలోనే హైడ్రాకు కంప్లయింట్ చేయబోతున్నం.నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ కు కూడా వెళ్తం' అని రాఘవాచారి తెలిపారు. ఇదే అంశంపై మాజీ ఎంపీ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయంగా పైరవీలు చేయకుండా న్యాయ పోరాటం చేయాలనుకుంటున్నామని చెప్పారు.

ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దగ్గర అందుకే ప్రస్తావించలేదని అన్నారు. విజిలెన్స్ రిపోర్ట్ అమలు చేయాలని, లేని పక్షంలో రెసిడెన్షియల్ జోన్ కమర్షియల్ గా మారిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిర్మాణంపై హైడ్రా, మున్సిపల్ అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందు దొందే

హైదరాబాద్: (అక్షరంన్యూస్)

ప్రజల దృష్టి మరల్చేందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు డ్రామాలాడుతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. అమృత్‌లో జరిగిన అవినీతి బయటకు రావాలంటే సీవీసీ విచారణను కోరాలని డిమాండ్ చేశారు.దేశంలోని పట్టణాల్లో మౌలిక వసతులు మెరుగుపర్చే ఒక సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకాన్ని ప్రవేశపెడితే గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతూ ఈ పథకం ప్రయోజనాలు ప్రజలకు అందకుండా చేస్తున్నాయని ఫైర్?అయ్యారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకంలో పెద్దఎత్తున అవినీతికి పాల్పడి తమకు కావాల్సిన వాళ్లకే కాంట్రాక్టులు కట్టబెట్టిందని బీఆర్ఎస్ ఆరోపిస్తుంటే, గత బీఆర్ఎస్ ప్రభుత్వమే అవినీతికి పాల్పడిందని కాంగ్రెస్ ప్రత్యారోపణలు చేయడం దొందుదొందే అన్న విధంగా ఉందన్నారు. కాంగ్రెస్ 6 గ్యారంటీల అమలులో వైఫల్యాలపై ప్రజల దృష్టి మళ్లించేందుకు వీరిరువురూ సవాళ్లు, ప్రతిసవాళ్లు చేసుకుంటూ డ్రామా చేస్తున్నారని దుయ్యబట్టారు.అమృత్?లో ఎలాంటి అవినీతి జరగలేదని, కాంట్రాక్టు కట్టబెట్టడంలో పక్షపాతం చూపలేదని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తే తక్షణమే సీవీసీకి లేఖ రాయాలన్నారు. లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడినట్టు భావించాల్సి వస్తుందని అన్నారు. సీవీసీ లేఖ రాస్తే దీనిపై విచారణ జరిపేందుకు సీవీసీని ఒప్పించేలా నేనే వ్యక్తిగతంగా చొరవ చూపుతానని తెలిపారు.



# బీహార్‌లా తెలంగాణను మారుస్తున్నారు.. హరీష్ ఆగ్రహం

మెదక్ (అక్షరంన్యూస్)

సీనియర్ శాసనసభ్యులు, మాజీ మంత్రి సునీత లక్ష్మారెడ్డి ఇంటిపై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు.

సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజా పాలన కాదు గూండా రాజ్యం నడుస్తోందన్నారు. ప్రజల హక్కులు పూర్తిగా కాలరాయబడ్డాయని మండిపడ్డారు. "మొన్న సిద్దిపేటలో తన కార్యాలయం మీద దాడి కావచ్చు, హైదరాబాదులో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి మీద దాడి కావచ్చు, నిన్న సునీత లక్ష్మారెడ్డి ఇంటి మీద దాడి కావచ్చు, రాష్ట్రంలో గుండాల రాజ్యాన్ని తలపించే విధంగా పరిపాలన సాగుతోంది" అని విమర్శించారు. తెలంగాణకు ఉన్న మంచి పేరును మంటగలిపి ఈరోజు బీహార్ లాగా తెలంగాణను మారుస్తున్నారన్నారు.

రెచ్చగొట్టేలా సీఎం వ్యాఖ్యలు:నిన్న (ఆదివారం) సునీత లక్ష్మారెడ్డి మీద జరిగిన దాడి కాంగ్రెస్ నాయకత్వం ప్రోత్సాహంతో జరిగిన దాడి అని ఆరోపించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ కార్యకర్తలను ప్రతిపక్షాల మీద దాడి చేసే విధంగా ప్రోత్సహించినట్లుగా సీఎం రేవంత్ రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే నివాసంలో లేనప్పుడు ఉద్దేశపూర్వకంగా దాడి చేశారన్నారు. "ఎమ్మెల్యే ఇంటి ముందు టపాయలు కాల్చడం, ఇంట్లోకి టపాకాలయు విసరడం, ఇంట్లో ఉన్న వారిపై దాడి చేయడం హేయమైన చర్య" అని అన్నారు. ఈ విషయంపై ఎస్పీ, ఐజీతో మాట్లాడానని.. వెంటనే కాంగ్రెస్ గూండాలను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు దాడి చేశారన్న విషయం వీడియోలో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. అంతే కాకుండా విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్‌పై కూడా దాడి చేసే ప్రయత్నం చేశారన్నారు. హెడ్ కానిస్టేబుల్ చేతులోని ఫోన్ లాక్కోని నెట్టేస్తే కింద పడిపోయారన్నారు. పోలీసులపై దాడి జరిగినా కేసు తీసుకోవడం లేదని మండిపడ్డారు.ఇది ప్రజా పాలన కాదు..రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ నేతలు ఖూనీ చేస్తున్నారని విమర్శించారు.

# పసిడి, వెండి పరుగులు..! సామాన్యులకు అందనంత ఎత్తుకు..!



పసిడి ధరలు పరుగులు తీస్తున్నాయి. రోజురోజుకు ధర సరికొత్త గరిష్ఠాలను తాకుతున్నది. ధరల పెరుగుదలతో బంగారం అంటేనే సామాన్యులు బెంబేలెత్తిపోతున్నారు. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో బుధవారం బంగారం ధర తులానికి రూ.440 పెరిగింది. ఏప్రిల్ ఫ్యూచర్స్‌లో పసిడి జీవితకాల గరిష్ఠ స్థాయి రూ.69,487కి చేరుకుతున్నది. క్రితం సెషన్ ముగింపు ధరతో పోలిస్తే పోలిస్తే 0.64 శాతం పెరిగి రూ.69,369 వద్ద ట్రేడవుతోంది. అదే సమయంలో ఎంసీఎక్స్‌లో సిల్వర్ ఫ్యూచర్స్ ఏకాలంలో రెండు సంవత్సరాల గరిష్ఠ స్థాయికి చేరుకుంది. కిలోకు రూ.77,957కు పెరిగింది. డాలర్ ఇండెక్స్ క్షీణించడం, యూఎస్ ఫెడలర్ రిజర్వ్ రేటు తగ్గింపు అంచనాలతో బంగారం ధరలు పెరుగుతున్నాయి.డాలర్ ఇండెక్స్ ప్రస్తుతం 104 మార్క్‌కు ఎగువన కొనసాగుతున్నది. కామెక్స్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ ట్రాయ్ ఔన్స్‌కి 2,308 డాలర్ల వద్ద గరిష్ఠ స్థాయికి చేరింది. మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తతల కారణంగా బంగారం సానుకూలంగా ట్రేడవుతోంది. హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ హెడ్ అనూజ్ గుప్తా మాట్లాడుతూ.. యుఎస్ ఫెడరల్ రిజర్వ్ రేటు తగ్గింపుపై ఆశలున్నాయని.. ఈ క్రమంలోనే ఇటీవల ధరలు పెరుగుతున్నాయన్నారు. కామెక్స్‌లో బంగారం 2,320 నుంచి 2,400 డాలర్లకు చేరుకోవచ్చన్నారు. ఎంసీఎక్స్‌లో 73,555 రేంజ్‌లో ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఇదిలా ఉండగా.. అంతర్జాతీయ మార్కెట్లలోని ధరల పెరుగుదల దేశీయ మార్కెట్లపై ప్రభావం చూపుతున్నది. బులియన్ మార్కెట్‌లో బుధవారం 22 క్యారెట్ల గోల్డ్‌పై రూ.750 పెరిగి తులానికి రూ.64,100కి పెరిగింది. 24 క్యారెట్ల బంగారంపై రూ.760 పెరిగి తులం రూ.69,870కి చేరింది. అదే సమయంలో వెండి ధర సైతం భారీగానే పెరిగింది కిలోకు ఏకంగా రూ.2వేలు పెరిగింది. దేశంలోని పలు నగరాల్లో బంగారం ధరలను పరిశీలిస్తే%ా% ఢిల్లీలో 22 క్యారెట్ల గోల్డ్ రూ.64,250 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి రూ.70,020కి పెరిగింది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం రూ.65వేలు ఉండగా.. 24 క్యారెట్ల స్వర్ణం రూ.70,910కి చేరింది. ఆర్థిక రాజధాని ముంబయి నగరంలో 22 క్యారెట్ల పసిడి రూ.64,100 ఉండగా.. 24 క్యారెట్ల బంగారం రూ.69,870కి పెరిగింది.ఇక హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్ల గోల్డ్ రూ.64,100 ఉండగా.. 24 క్యారెట్ల పుత్తడి రూ.69,870కి ఎగిసింది. కేరళ, బెంగళూరు, కోల్‌కతా, విజయవాడ నగరాల్లోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఇక వెండి ధర సైతం బంగారంతో నువ్వానేనా అన్నట్లుగా పోటీపడుతున్నది. బుధవారం ఒకే రోజు రూ.2వేల ధర పెరగ్గా.. కిలోకు రూ.81వేల మార్క్‌ను అందుకున్నది. ప్రస్తుతం కిలో బంగారం రూ.84వేలకు చేరింది. ప్రస్తుతం బంగారం, వెండి ధరలు భారీగా పెరుగుతుండడంతో సామాన్యులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కొనసాగుతుండడంతో ధరలు రోజురోజు పైపైకి చేరుతుండడంతో బంగారం అంటేనే జంకే పరిస్థితి ఏర్పడుతున్నది.

# బిజినెస్

## 125వాట్ల చార్జర్‌తో మోటరోలా ఎడ్జ్ 50 ప్రో ఆవిష్కరణ.. ఇవీ స్పెషిఫికేషన్స్..!



ఫోన్‌ను భారత్ మార్కెట్లో బుధవారం ఆవిష్కరించింది. ఏఐ-బ్యాక్డ్ ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్, 4ఎన్ఎం ఒక్టాకోర్ స్నాప్ డ్రాగన్ 7 జెన్ 3 ఎస్వోసీ చిప్ సెట్, 4500 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తున్నది.మోటరోలా ఎడ్జ్ 50 ప్రో ఫోన్ 8జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.31,999, 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ ధర రూ.35,999లకు లభిస్తుంది. ఇంట్రడ్యూసరీ ఆఫర్ కింద బేస్ 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.27,999, 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.31,999లకే అందిస్తుంది. ఈ ఫోన్ల సేల్స్ ఫ్లిప్ కార్ట్, మోటరోలా ఆన్ లైన్ స్టోర్, ఇతర రిటైల్ స్టోర్లలో ఈ నెల తొమ్మిదో తేదీ నుంచి ప్రారంభం అవుతాయి. బ్లాక్ బ్యూటీ, లుక్స్ లావెండర్, మూన్ లైట్ పెరల్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. మూన్ లైట్ పెరల్ కలర్ ఆప్షన్ ఇటలీలో హ్యాండ్ క్రాఫ్ట్‌గా రూపొందించింది. మూన్ లైట్ పెరల్ కలర్ ఆప్షన్ తో వస్తున్న ఫోన్ ఈ నెల 8 నుంచి అందుబాటులో ఉంటుంది. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ క్రెడిట్ అండ్ డెబిట్ కార్డులతో ఈఎంఐ ఆప్షన్ల కింద కొనుగోలు చేస్తే రూ.2,250 ఇన్‌స్టంట్ డిస్కౌంట్, ఎక్స్చేంజ్ బోనస్ కింద రూ.2,000 రాయితీ లభిస్తుంది.మోటరోలా ఎడ్జ్ 50 ప్రో ఫోన్ 144 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.7 అంగుళాల 1.5కే పోలెడ్ కర్వ్‌డ్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. హెచ్ డీఆర్10ం మద్దతుతో 2000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో వస్తుంది. క్వాల్ కామ్ 4ఎన్ఎం ఒక్టాకోర్ స్నాప్ డ్రాగన్ 7 జెన్ 3 ఎస్వోసీ చిప్ సెట్ కలిగి ఉంటుంది. ఆండ్రాయిడ్ 14 బేస్డ్ హెల్లో యూఐ వర్షన్ పై పని చేస్తుంది. మూడేండ్ల పాటు ఓఎస్ అప్ గ్రేడ్స్ అందిస్తుంది.మోటరోలా ఎడ్జ్ 50 ప్రో ఫోన్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్) మద్దతుతో 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 13-మెగా పిక్సెల్ సెన్సర్ విత్ అల్ట్రా వైడ్ యాంగిల్ లెన్స్ కెమెరా, 10-మెగా పిక్సెల్ టెలిఫోటో షూటర్ విత్ 3ఎక్స్ ఆప్టికల్ జూమ్ అండ్ ఓఐఎస్ సపోర్ట్ ఉంటాయి. ఇక సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం ఆటో ఫోకస్, క్వాడ్ పిక్సెల్ టెక్నాలజీతో 50-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా వస్తుంది.125 వాట్ల వైర్డ్, 50 వాట్ల వైర్ లెస్ టర్బో చార్జింగ్ మద్దతుతో 4500 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో మోటరోలా ఎడ్జ్50 ప్రో ఫోన్ వస్తుంది. 8 జీబీ ర్యామ్ వేరియంట్ కోసం 64 వాట్ల చార్జర్, 12 జీబీ ర్యామ్ వేరియంట్ ఫోన్ కోసం 125వాట్ల చార్జర్ కూడా అందిస్తారు.

## వరుసగా రెండోరోజు నష్టాల్లో ముగిసిన మార్కెట్లు..

దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం స్వల్ప నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు దేశీయ మార్కెట్లపై ప్రభావం చూపించాయి. కిత్రం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 73,757.23 పాయింట్ల వద్ద నష్టంతో మొదలైంది. ఆ తర్వాత స్వల్పంగా కోలుకుంది. ఒక దశలో 73,540.27 పాయింట్ల కనిష్ఠానికి చేరుకున్న సెన్సెక్స్.. ఇంట్రాడేలో 74,151.21 పాయింట్ల గరిష్ఠాన్ని తాకింది. దాంతో మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో సెన్సెక్స్ మళ్లీ పతనమైంది. చివరకు 27.09 పాయింట్ల నష్టంతో 73,876.82 వద్ద స్థిరపడింది.నిఫ్టీ సైతం 18.60 పాయింట్ల నష్టంతో 22,434.65 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2623 షేర్లు పురోగమించగా, 914 షేర్లు పతనమయ్యాయి. మరో 82 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, ఎన్‌టీపీసీ, టీసీఎస్, యాక్సిస్ బ్యాంక్, టెక్ మహీంద్రా షేర్లు లాభపడ్డాయి. నెస్లే ఇండియా, బజాజ్ ఆటో, కోటక్ మహీంద్రా బ్యాంక్, బ్రిటానియా ఇండస్ట్రీస్, డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ నష్టపోయాయి. రియల్టీ ఇండెక్స్ 2.5 శాతం క్షీణించగా, ఆటో ఇండెక్స్ 0.4 శాతం పడిపోయింది. మరోవైపు పవర్, పీఎస్‌యూ బ్యాంక్ సూచీలు ఒక్కొక్కటి ఒక్కో శాతం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మీడియా ఇండెక్స్ 0.5 శాతం చొప్పున పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ ఒకశాతం వరకు లాభపడ్డాయి.



# ఆరోగ్యం- మహాభాగ్యం

## రవ్వ ఢోక్లా



**తయారీకి కావలసిన పదార్థాలు**

బొంబాయి రవ్వ: రెండు కప్పులు, పుల్లటి పెరుగు: ఒక కప్పు, పచ్చిమిర్చి: నాలుగు, ఉప్పు: తగినంత, చక్కెర: ఒక టీస్పూన్, ఆవాలు, నువ్వులు: అర టీస్పూన్ చొప్పున, నూనె: పావు కప్పు, కరివేపాకు: ఒక రెబ్బ, అల్లం: అంగుళం ముక్క, బేకింగ్ సోడా: పావు టీస్పూన్, బేకింగ్ పౌడర్: ఒక టీస్పూన్.

**తయారీ విధానం**

రవ్వను మిక్సీ జార్‌లో వేసి ఒక నిమిషంపాటు గ్రైండ్ చేసుకోవాలి. రెండు పచ్చిమిర్చి, అల్లం కచ్చాపచ్చాగా దంచుకోవాలి. ఒక గిన్నెలో రవ్వ, పెరుగు, ఉప్పు, చక్కెర, పచ్చిమిర్చి మిశ్రమం వేసి కొద్దికొద్దిగా నీళ్లుపోసి ఇడ్లీ పిండిలా కలిపి మూతపెట్టి పదినిమిషాలు పక్కన పెట్టాలి. నానిన పిండిలో బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడా వేసి మరోసారి బాగా కలపాలి. ఒక గిన్నెకు నూనెరాసి రవ్వ మిశ్రమం వేసుకోవాలి. వెడల్పాటి కుక్కర్‌లో నీళ్లు పోసి, రవ్వ మిశ్రమం వేసిన గిన్నె పెట్టి ఆవిరిపై 20 నిమిషాలు ఉడికించాలి. బాగా ఉడికిన ఢోక్లాను చల్లారాక ముక్కలుగా కోయాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి రెండు టేబుల్ స్పూన్ల నూనె వేసి.. వేడయ్యాక ఆవాలు, నువ్వులు, చీల్చిన పచ్చిమిర్చి, కరివేపాకు వేసి వేగిన పోపును ముక్కలుగా కోసుకున్న ఢోక్లాపై వేసుకుని కలుపుకొంటే ఘుమఘుమలాడే ఫలహారం సిద్ధం.

## వేసవిలో డీహైడ్రేషన్‌కి ఇలా చెక్ పెట్టండి..!

ఎక్కడ చూసినా ఎండలు మండిపోతున్నాయి. వాతావరణంలో వేడి పెరిగేకొద్దీ తరచూ పెదాలు ఎండిపోవడం, నాలుక తడారిపోవడం వంటి సమస్యలు తీవ్రమౌతాయి.కేవలం మంచినీళ్లతో ఈ సమస్యను అధిగమించడం కష్టం. కానీ ఆ మంచినీటినే మరింత శక్తిమంతంగా తయారుచేసుకుంటే డీహైడ్రేషన్ సమస్యను సులభంగా అధిగమించవచ్చు. మరి అదెలా అంటారా..? ఇదిగో ఇలా..కొన్ని రకాల పండ్లు, కూరగాయలు, తులసి, పుదీనా లాంటి ప్రత్యేకమైన ఆకులు నీటిలో వేయడం వల్ల వాటిలోని యాంటీ ఆక్సిడెంట్‌లు, ఖనిజాలు నీటిని మరింత శక్తిమంతంగా తయారుచేస్తాయి. ఇవి డీహైడ్రేషన్ నుంచి కాపాడటమే కాకుండా శరీరంలోని మలినాలనూ తొలగిస్తాయి.? సన్నగా గుండ్రంగా తరిగిన కీరా ముక్కలు, నిమ్మకాయ ముక్కలు, కొన్ని పుదీనా లేదా తులసి ఆకులు నీటిలో వేయాలి. మంచినీటికి బదులుగా వీటిని తాగడం వల్ల డీహైడ్రేషన్ దరిచేరదు. అంతేకాదు.. నిమ్మకాయలోని



ఎలక్ట్రొలైట్లు శరీరానికి శక్తినిచ్చి రోజంతా ఉత్సాహంగా ఉండడానికి తోడ్పడతాయి. గుప్పెడు వట్టి వేరును శుభ్రంచేసి, ఒక నెట్‌క్లాత్‌లో వదులుగా కట్టి మంచినీటిలో వేయాలి. లేదా నేరుగా నీటిలో వేసి, వట్టి వేరు నీటి అడుగుకు చేరగానే పైన తేరిన నీటిని మంచినీళ్ల బదులుగా తాగితే శరీరంలోని వేడి తగ్గుతుంది. ఇది మంచి స్ట్రెస్ బస్టర్‌గానూ ఉపయోగపడుతుంది. లీటరు నీటికి అర కప్పు చొప్పున పుచ్చకాయ ముక్కలు వేయాలి. వీలుంటే ఇందులో నాలుగు కీరా ముక్కలు, కొన్ని పుదీనా ఆకులు చేర్చాలి. మండే ఎండల్లో సైతం ఇది మీ శరీరాన్ని చల్లబరుస్తుంది. ముక్కలుగా చేసిన స్ట్రాబెర్రీ, గుండ్రంగా తరిగిన నారింజ నీళ్లలో వేసి మంచినీటికి బదులుగా తాగితే డీహైడ్రేషన్ తగ్గడమే కాకుండా శరీరానికి పుష్కలంగా సి విటమిన్ లభిస్తుంది. రక్తంలోని మలినాలు తొలగిపోయి చర్మం కాంతిమంతంగా తయారవు తుంది. గులాబీ రేకులను నీటిలో వేసి మంచి నీళ్లకు బదులుగా వీటిని తాగితే శరీరంలోని అధిక వేడిమి అదుపులోకి వస్తుంది. ఒత్తిడి తగ్గుతుంది. ఇలా రోజుకో కొత్త పద్ధతిలో రుచికరంగా నీటిని తయారుచేసుకుని ఈ వేసవిని చల్లగా గడిపేయండి మరి..!

## ఎన్ని నీళ్లు తాగాలో మీ బాడీ చెప్పేస్తుంది..



మానవ శరీరం దాదాపు 60 శాతం నీటితో నిర్మితమై ఉంటుంది. నీరు.. శ్వాస, జీర్ణక్రియ, కీళ్ల కందెన, వ్యర్థాలను తొలగించడం, మెదడు పనితీరు, కమ్యూనికేషన్ తో పాటు ప్రతిదీ సజావుగా నిర్వహిస్తుంది.ముఖ్యంగా, ప్రతి శారీరక పనితీరు కోసం నీటిపై ఆధారపడి ఉంటుంది. మీరు తగినంత నీరు తాగనప్పుడు లేదా మీ శరీరం తీసుకునే దానికంటే ఎక్కువ నీటిని కోల్పోతే, డీహైడ్రేషన్ కు గురయ్యే అవకాశం ఉంది. దురదృష్టవశాత్తు, డీహైడ్రేషన్ ఫలితాలు తక్షణ మరియు దీర్ఘకాలిక సమస్యలను కలిగిస్తాయి.రోజంతా అలాగే రాత్రంతా శరీరం నీరు కోల్పోతూనే ఉంటుంది. చెమట పట్టినప్పుడు, ఏడ్చినప్పుడు, మూత్ర విసర్జన చేసినప్పుడు శరీరంలోని నీరు కోల్పోతారు. శరీరం కోల్పోయే నీటిని ఎప్పటికప్పుడు భర్తీ చేస్తూ ఉండాలి. అంటే రోజంతా తరచూ నీటిని తాగుతుండాలి. అప్పుడే డీహైడ్రేషన్ కు గురికాకుండా ఉండొచ్చు.మీరు తగినన్నీ నీరు తాగారో లేదో మీ శరీరం మీకు చెబుతూనే ఉంటుంది. శరీరం డీహైడ్రేషన్ కు గురైనప్పుడు మెదడుకు రక్త ప్రవాహాన్ని మరియు ఆక్సిజన్‌ను తగ్గుతుంది. ఇది మంటను కలిగిస్తుంది. అందువల్ల, తగినంత నీరు తాగకపోవడం వల్ల తలనొప్పి, బ్రెయిన్ ఫాగ్, గందరగోళం, అలసట, మానసిక కల్లోలం, తలతిరగడం వంటివి కలుగుతాయి.మీ కీళ్ళు మరియు కండరాలను ద్రవపదార్థం చేయడంలో నీరు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది కాబట్టి, నీటి కొరత వలన మీరు కీళ్ల నొప్పులు మరియు మీ కండరాలు మరియు స్నాయువులలో దృఢత్వం లేదా తిమ్మిరి వస్తుంది. కొన్ని ఇతర సంకేతాలు నోరు మరియు చర్మం పొడిబారడం, దాహం పెరగడం, ముదురు, ఎక్కువ గాఢమైన మూత్రం రావడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి.మీరు తగినన్ని నీరు తాగటం లేదని గుర్తించడానికి పైన పేర్కొన్న అన్ని లక్షణాలను మనస్సులో ఉంచుకోవడం చాలా ముఖ్యం. మీరు ఏదైనా పనిలో ఉన్నప్పుడు కండరాల తిమ్మిరి లేదా తలనొప్పి వచ్చినట్లు అనిపించడం ప్రారంభిస్తే, వెంటనే నీరు తాగడాన్ని మాత్రం ఎట్టిపరిస్థితుల్లోనూ మర్చిపోవద్దు. గత కొన్ని గంటల్లో మీరు తగినంత ద్రవాలను తీసుకున్నారా లేదా అని ఆలోచించండి. మీ శరీరానికి అవసరమైన హైడ్రేషన్ ఇవ్వండి.రోజుకు ఎంత నీరు తాగాలి?మీ శరీరాన్ని వినడం మరియు దాహం వేసినప్పుడు తాగడం చాలా ముఖ్యం. సమశీతోష్ణ వాతావరణంలో నివసించే ఆరోగ్యవంతమైన పెద్దలకు రోజువారీ ద్రవం తీసుకోవడం మహిళలకు రోజుకు 11.5 కప్పులు పురుషులకు 15.5 కప్పులు అని నిర్ధారించింది. మీరు ఎంత వ్యాయామం, మీరు నివసించే వాతావరణం మరియు ఇతర ఆరోగ్య పరిస్థితుల ఆధారంగా ఇది మారుతుంది. సరళంగా చెప్పాలంటే, మీకు ఎంత తరచుగా దాహం వేస్తే అంత తరచుగా నీరు తాగడం ఉత్తమం.అయితే, తగినంతగా హైడ్రేటెడ్‌గా ఉండటానికి తాగునీరు మాత్రమే మార్గం కాదని గుర్తుంచుకోండి. అధిక నీటి కంటెంట్ ఉన్న పండ్లు మరియు కూరగాయలు మీ సిస్టమ్‌ను సరైన క్రమంలో ఉంచడానికి గొప్ప మార్గం. బ్రోకలీ, క్యారెట్లు, దోసకాయలు, పుచ్చకాయలు మరియు ద్రాక్ష వంటి ఉత్పత్తులలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఈ పండ్లను తీసుకోవడం వల్ల శరీరానికి నీరు అందడంతో పాటు పోషకాలూ అందుతాయి.చర్మ ఆరోగ్యానికి నీరు మంచి మందు:చర్మం మృదువుగా, కాంతివంతంగా ఉండాలంటే శరీరంలో నీటిశాతం సక్రమంగా ఉండాలి. మన శరీరంలో నీటిశాతం సరిగ్గా లేకపోతే.. చర్మం ముడతలు పడటం, చర్మ సమస్యలు, వంటివి ఏర్పడతాయి. అందుకే మన శరీరంలో 75 నుంచి 80 శాతం నీరు ఉండాలి. ఇందుకు ప్రతిరోజూ ఆరు నుంచి ఎనిమిది గ్లాసుల నీరు సేవించాలని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.బరువు తగ్గుతారు, శరీరంలోని మలినాలు తొలగిపోతాయి:ఆకలిని చంపేయగల శక్తి నీటికి ఉంది. నీరు బాగా తాగితే భోజనం తక్కువగా తింటారు.

# ఘనంగా కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ జన్మదిన వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ రుద్రంపూర్ /23 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :**కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి ఎం.డి సత్తార్ పాష అధ్యక్షతన, ఫిట్ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే మైన్స్, ఓ.సి.పి, సత్తుపల్లి జేవిఆర్ఓసిపి, మరియు కిష్టారం ఓసిపిలలో మరియు డిపార్ట్మెంట్లలో రజాక్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటడం జరిగింది, అలాగే అనాధాశ్రమం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, మైన్స్ ఓ.సి.పీ,మరియు డిపార్ట్మెంట్లలో కేక్ కట్ చేసి అందరూ ఉద్యోగులకు ఇవ్వడం జరిగింది, ఏరియా వర్క్ షాప్ నందు కేక్ కట్ చేసి ఉద్యోగులందరికీ ఇవ్వడం జరిగింది, యూనియన్ నాయకులు , కార్యకర్తలు ఉద్యోగస్తులందరూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వక్తలు మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వారి అడుగుజాడల్లో నడుస్తూ రజాక్ ఉద్యోగస్తులకు ఏ సమస్య వచ్చినా ఎల్లప్పుడు అందుబాటులో ఉండి ముందుండి సమస్యలను పరిష్కరిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఇటీవల జరిగినటువంటి సింగరేణి ఎన్నికల్లో ఐఎన్టియుసి యూనియన్ గెలుపుకు కీలక పాత్ర పోషించారని, ఏ ఎన్నికైన వారు ముందుండి గెలిపించడంలో పెద్దన్న పాత్ర వహిస్తారని, అలుపెరుగని యోధుడు, ఎవరికి అవసరం వచ్చినా నీతి నిజాయితీ తో వారు సేవలందిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. వారికి వారి కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారు ఇంకా మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవా లని ఆ భగవంతుని కోరుచున్నాము,.ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి యూనియన్ నాయకుల ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష, బ్రాంచ్ కార్యదర్శి ఎం.అశోక్,



నాయకులు,ఉద్యోగులు, బాబుదిన్, ఖజా పాషా,ఎం.డి.యాకుబుద్దీన్,బింగి గోపాల్, కిరణ్ కుమార్, దుర్గ ప్రసాద్, శ్రీకాంత్ శర్మ, కే. సత్యనారాయణ, శ్రీమన్నారాయణ, లక్పతి, శ్రీనివాస్, లిక్కి చంద్రశేఖర్, టిఆర్ఎస్ రాజు, జీ.వీ.ఎల్ శ్రీనివాస్,ఎస్.కె ఆధార్, వై ఈశ్వరరావు, మేకల గిరిబాబు, ప్రసాద్, రామాచారి,నరేష్,రమేష్, సలిగంటి శ్రీనివాస్, శ్రీహరి,పద్మావతి, వాసంతిక, కనకయ్య, గుమ్మడి మురళి, మనోజ్, మోహన్,గొగ్గేల శ్రీనివాస్, మహమ్మద్ గౌస్, సార సమ్మయ్య, సుధాకర్, కృష్ణ, అప్రెంట్స్ పురుషోత్తం,అఖిల్ అవినాష్, మునవర్, ఉమామహేశ్వరరావు, శ్రీకాంత్, అజార్, నరేష్, శ్రీనివాస్, మిత్రులు, శ్రేయోభిలాషులు, నాయకులు, కార్యకర్తలు,ఉద్యోగస్తులు, ఆల్ ట్రేడ్ అప్రెంటిస్లు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేయాలి



**-తహసిల్దార్ కార్యాలయం ముందు బీజేపీ ధర్నాలో**
**-మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**

**చొప్పదండి /కరీంనగర్,సెప్టెంబర్ 23 (అక్షరం న్యూస్ ):** చొప్పదండి పట్టణంలోని, ఆర్నకొండ లో నిర్మాణంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పూర్తి చేసి సంబంధిత లబ్ధిదారులకు అప్పగించాలంటూ భారతీయ జనతా పార్టీ చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్ ఆధ్వర్యంలో 200 మంది లబ్ధిదారులతో కలిసి బిజెపి నాయకులు కార్యకర్తలు చొప్పదండి పట్టణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీగా వెళ్లి చొప్పదండి తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చొప్పదండి మాజీ ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ చొప్పదండి పట్టణంలో 169 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి తొమ్మిది కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న డబల్ బెడ్ రూమ్ ల పనులు మధ్యలో నిలిపివేసి నాడు తెరాస, నేడు కాంగ్రెస్ ప్రభుత్వాలు నిరుపేద లబ్ధిదారులకు తీరని అన్యాయం చేస్తున్నాయని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గత పది నెలలుగా ఏ ఒక్కరోజు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఇంటికి తాగునీరు ఉచిత కరెంటు తారక మంత్రమని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులైన డబుల్ బెడ్ రూమ్ లకు మంచినీటి సౌకర్యం ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. ఇంటింటికి ఉచిత కరెంటు ఇస్తామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు కనీసం కరెంట్ కనెక్షన్ ఇవ్వడం లేదని 2022 డిసెంబర్లో లబ్ధిదారులకు ఇంటి నంబర్లు కేటాయించిన ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో ఆయా ఇండ్లపై నంబర్లు రాయకపోవడంలో మతలబు ఏమిటో వివరించాలని కృష్ణారెడ్డి ప్రశ్నించారు. నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలలు అయినా కూడా పది లక్షల రూపాయల వెచ్చించి కరెంటు, నీటి సౌకర్యం కల్పించకపోవడంతో నాలుగు కోట్లతో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిరుపయోగంగా మారిపోయాయని ఒకవైపు పేద లబ్ధిదారులు పశువుల కొట్టాల్లో పూరి



గుడిసెల్లో తాటిపత్రుల కింద వర్షాలకు నానా అగచాట్లు పడుతుంటే కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో మేకలు గొర్రెలు బర్రెలు నివాసం ఉండడం ఎంతవరకు సమంజసమో కాంగ్రెస్ నాయకులు వివరించాలన్నారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నెల రోజులలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులు ప్రారంభించి లబ్ధిదారులకు న్యాయం చేయకపోతే గ్రామ గ్రామాన నిరాహార దీక్ష శిబిరాలు నిర్వహిస్తామని ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం చొప్పదండి తాసిల్దార్ నవీన్ కుమార్ కు బిజెపి నాయకులు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పూర్తి చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి చెపురి సత్యనారాయణ, ఇతర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి న మాజీ ఎమ్మెల్యే: జాజాల సురేందర్

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 23/అక్షరంన్యూస్:**ఎల్లారెడ్డినియోజక వర్గంలోని ఆయామండలాల గ్రామాలకు చెందిన బీ ఆర్ఎస్ బాధిత నాయకులు కార్యకర్తలను ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేం దర్ సోమవారం పరామర్శించారు నియోజ కవర్గంలోని లింగపేట మండలం ముంబాజి పేట తాండకుచెందిన బీఆర్ఎస్ కార్యకర్త పరశు రాం తండ్రి బాపూసింగ్ గత కొన్ని రో జుల క్రితం చనిపోయారు విషయం తెలు సుకున్న ఆయన సోమవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని కొక్కొండ గ్రామ బీఆర్ఎస్ కార్యకర్త సూరయ్య తండ్రి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో చనిపో యారు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యు లను పరామర్శించారు వెల్లుట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మొహమ్మద్ ఫ హీం గతకొన్నిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి అ తని కుటుంబానికి అండగా ఉంటానని వా రికి భరోసా కల్పించారు అనంతరం గాంధా రి మండలం సితాయపల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకుడు గంగాధర్ సతీమణికాలికి తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి కి తిరిగి వచ్చారని విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను అ డిగి తెలుసుకున్నారు ఆయనవెంట నియో జక వర్గానికి చెందిన ఆయా మండలాల బీ ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు





## వీధిలైట్లు ఏర్పాటుచేయాలనిమున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందచేత



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 23/అక్షరం న్యూస్:**ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరి ధిలోగల 5వ వార్డు గండిమాసానిపేట్ కొత్త పల్లి గ్రామాలలో వీధి లైట్లు సరిగ్గా రావడం లేదని నూతన లైట్లు ఏర్పాటు చేయాలని కొత్తపల్లి గేటు వద్ద ఐమాక్స్ లైట్ ఏర్పాటు చేయాలని గండిమాసానిపేట్ గేట్ వద్ద ఉన్న ఐమాక్స్ లైట్లు రావడం లేదని వాటిని కూడా రిపేరు చేసి లైట్లు వచ్చే విధంగా చే యాలని మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రా జుకు 5వ వార్డు యువకులు సోమవారం వినతి పత్రం అందజేశారు. మున్సిపల్ క మిషనర్ సానుకూలంగా స్పందించి త్వర లోనే వీధిలైట్ల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పులి ర మేష్ కుసులకంటిశంకర్ పులిబాలు పులి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**- భద్రాచలం పట్టణంలో వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటుకు సహకారం అందించండి.**
**- ఎమ్మెల్యే ని కలిసి వినతి పత్రం అందించిన వడ్డెర సంఘం నాయకులు.**




**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 23/ అక్షరం న్యూస్ :** భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధుడు దేశ స్వతంత్రం కోసం గొప్ప పోరాటం నడిపిన వడ్డెర జాతి ఆణిముత్యం వడ్డే ఓబన్న జయంతి జనవరి 11న ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం అధికారిక ఉత్సవాలు జరపాలని వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు తురక లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం. వెంకట్రావు కి వినతిపత్రం అందించారు.అనంతరం భద్రాచలం పట్టణంలో దాదాపు 1000 కుటుంబాలు వడ్డెర సోదరులు ఉన్నారని వారి ఆత్మ గౌరవానికి ప్రతీకగా స్వాతంత్ర సమరయోధులు వడ్డెర జాతి ఆణిముత్యం వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని దానికి పూర్తి సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ వడ్డెర సంఘం గౌరవ అధ్యక్షులు గుంజ బాబు, డివిజన్ అధ్యక్షులు గుంజా ఏడుకొండలు, డివిజన్ ఉపాధ్యక్షులు వల్లెపు శ్రీను, పిట్టల శివ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి లాభాలను ప్రక్కదారి పట్టిస్తున్న యజమాన్యం దానిని సమర్థిస్తున్న ఏఐటియుసి నాయకత్వం

**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 23 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:** సింగరేణిలో 2023-24 సంవత్సరానికి గాను వచ్చిన నికర లాభము రు.4701 కోట్లు కాగా దానిని మసిబూసి మారేడు గాయ చేయటానికి రాష్ట్ర ప్రభుత్వము మరియు సింగరేణి యాజమాన్యం కంపెనీ అవసరాలరీత్యా పెట్టుబడుల కోసమని రు. 2289 కోట్ల పక్కకు పెట్టి మిగతా వాటిపై మాత్రమే 33% కార్మికులకు లాభాలు వాటా ప్రకటించటం కార్మికులను మోసం చేయడమేనని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు పేర్కొన్నారు. నికర లాభాన్ని స్థూల లాభంగా ఏఐటీయుసీ నాయకులు చెప్పటం వారి అవివేకానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు గత అనేక సంవత్సరాలుగా నికర లాభం పై కార్మికులకు లాభాల వాటా ప్రకటిస్తా ఉంటే ఈ సంవత్సరం ప్రతి కార్మికుడికి గత సంవత్సరం వచ్చిన లాభాల కంటే రెండు రెట్లు అధికంగా వచ్చేదని దానిని తగ్గించడానికి చేసిన కుట్రనే ఈ లాభాలను పక్కదారి పట్టించడం తప్ప మరొకటి కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ యజమాన్యానికి ఏఐటీయుసీ నాయకత్వం ఇలా అంటగాగటం సరైనది కాదని కార్మికులు అన్ని విషయాలను గమనిస్తున్నారని గతంలో కంటే కార్మికులు వివేకులని అన్ని అంశాలను పరిగనిలోకి తీసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలియజేసి కంపెనీ పై ఒత్తిడి తీసుకొచ్చి 4701 నికర లాభం పై 33% కార్మికులకు ఇప్పించాల్సిన బాధ్యత గెలిచిన సందర్భంగా ఉన్నదని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వము సింగరేణిని అన్ని విధాల ఆర్థికంగా నష్టం చేసిన విధానాలని ఇప్పుటి ప్రభుత్వం కూడా అదేవిధంగా కొనసాగిస్తే కంపెనీ డబ్బును ఇష్టారాజ్యంగా వాడుకుంటే దానికి సింగరేణి యాజమాన్యం వత్తాసు పలికితే సింగరేణి పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుందని కావున కార్మికులందరూ మెలకువతో కంపెనీని కాపాడుకోవడం కొరకు సమయాత్తం కావలసిన అవసరమున్నదని పేర్కొన్నారు.

## ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**- మాజీ మునిసిపల్ చైర్మన్ కుడుముల సత్య నారాయణ**



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నాగిరెడ్డిపేట్/సెప్టెంబర్ 22/అక్షరం న్యూస్:** ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ మున్సిపల్ చైర్మన్ కుదు ముల సత్యనారాయణ అన్నారుఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు సోమవా రం నాగిరెడ్డి పెట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పా ర్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడు తున్న సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకెళ్లాలని సూచించారు. అదేవిధంగా వచ్చే స్థానిక సంస్థలఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ స మావేశంలో నాగిరెడ్డి పెట్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ పిఏసిఎస్ తాండూ రు కిచ్చన్నపేట చైర్మన్ ఆకిడి గంగారెడ్డి వ ర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ సీని యర్ నాయకులు రామచందర్ రెడ్డి మాజి సర్పంచ్ వాసిరెడ్డి బాల్ రెడ్డి జీవ రత్నం వి ట్ఠల్ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ తాగూ ర్ సుధాకర్ మండల ప్రధాన కార్యదర్శి దివి టి కిష్టయ్యవెంకట్ అడ్వైజర్ కమిటీ సభ్య లు సంజీవులు ఫారూఖ్ ఆంజనేయులు మండల మైనారిటీ అధ్యక్షులు ఇమామ్ మండల యూత్ అధ్యక్షుడు శ్రీరామ్ గౌడ్, నాయకులు షాహిద్ పాషా సురేందర్ గౌడ్, మసూద్, వివిధగ్రామాల అధ్యక్షులు పర్వ త రావుకిష్టయ్య ఎల్లారెడ్డి మండల నాయ కులు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంక ట్ రాంరెడ్డి మాజీ జడ్పీటీసీ సామెల్ మాజీ సొసైటీ చెర్మన్ బోండ్ల సాయిలు,మాజీ స ర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపిటిసి శాఖవత్అలీ తదితరులు పాల్గొన్నారు

## కార్యకర్తకుఆర్థికసహాయంఅందచేసిన మాజీ మున్సిపల్ చైర్మన్:కుడుముల సత్యం

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 23/అక్షరం న్యూస్:** ఎల్లారెడ్డి మండలంలోని అన్నసాగర్ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ కార్యకర్త కిరణ్ సోదరుడు చరణ్ కి ఇటీవల అనారోగ్యంతో బ్రెయిన్ సర్జరీ చే యడం జరిగింది. విషయం తెలుసుకున్న ఆయన సోమవారం అన్నసాగర్ లోని కిర ణ్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు చరణ్ ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకు న్నారు కిరణ్ కుటుంబానికి 5000 రూపా యల తన వంతు ఆర్థిక సహాయం అందజే శారు.ఆయనవెంటమాజీ జెడ్పిటిసిసామెల్ తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,ఏ ఎంసి డైరెక్టర్ గంగారెడ్డి నిజ్జన మహేందర్ అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## త్రాగునీటి ఇబ్బందులు రానివ్వొద్దు..

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**



**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 23 (అక్షరంన్యూస్):** ఖమ్మం నగరంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమీషనర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యలతో సోమవారం సమావేశమయ్యారు. నీటి ఎద్దడి సమస్య పరిష్కారం, తదితర సమస్యలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మున్నేరు వరదల వల్ల మరమ్మత్తుకు గురైన మోటార్ల వల్ల నగరంలోని తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రాత్రిలోగా సమస్యను పరిష్కరించి, నీటి సమస్య రానివ్వకుండ చూడాలని అధికారులను ఆదేశించారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వద్దు

**- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 23(అక్షరం న్యూస్ ):** వివిధ సమస్యలపై ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే, కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హెచ్చరించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 167 మంది నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వారి సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వచ్చి అర్జీలు అందజేస్తారని, వీటిని ఆయా విభాగాల అధికారులకు వెంటనే పంపి పరిష్కార మార్గాలు చూపాలని సూచిస్తున్నట్లు పేర్కొన్నారు. అధికారులు వీటిని పరిశీలించాలని సూచించారు. వివిధ శాఖలకు చెందిన సమస్యలపై వచ్చిన ఫిర్యాదు ఆయా శాఖలకు పంపించి పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. ఫిర్యాదుల పరిష్కారానికి ఆయా శాఖలో ఉన్నతాధికారి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ విభాగాల సూపరిండెంట్లు చంద్రశేఖర్, యూసఫ్ అలీ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భర్త గొడవతో కూతురు కనిపించడం లేదని తండ్రి ఫిర్యాదు



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్టిపిసి పీకే రామయ్య కాలానికి చెందిన కలవేన శ్యామల భర్త పేరు రాజ్ కుమార్ 35 సంవత్సరాలు అనే మహిళ కు ఆమె భర్తకు విభేదాలు రావడం వల్ల గత కొన్ని నెలలుగా విడివిడిగా ఉంటున్నారు. తేదీ 23. 9 .2024 రోజున ఉదయం సమయంలో ఆమె భర్త తన వద్దకు రాగా వారిద్దరి మధ్య మరల గొడవ జరిగి అట్టి మహిళ ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఎక్కడికో వెళ్లిపోయి ఇంటికి తిరిగి రాలేదు. ఇంట్లో నుంచి వెళ్లి సమయంలో పింక్ కలర్ నైటీ ధరించినది ఎత్తు 5’6” తెలుపు రంగులో ఉంటుంది అదృశ్యమైన మహిళ తండ్రి మురుసు రాజ కొమురయ్య ఫిర్యాదు మేరకు ఎన్ టి పి సి ఎస్ ఐ సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


## కేజీబీవీల బోధన సిబ్బంది ఎంపికలో అభ్యంతరాలు ఉంటే తెలపండి

**- డిఇఓ గోవిందరాజులు**




**నాగర్ కర్నూల్ జిల్లా 23(అక్షరం న్యూస్ ):** నాగర్ కర్నూల్ జిల్లాలోని 20 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఖాళీగా ఉన్న బోధన సిబ్బందిని భర్తీ చేసేందుకు గత సంవత్సరం మెరిట్ జాబితా నుంచి 1:3 నిష్పత్తి ప్రకారం పిలిచి ఇటీవల నిర్వహించిన ధ్రువపత్రాల పరిశీలన అనంతరం ఖాళీగా ఉన్న ఆయా సబ్జెక్టుల వారీగా 1:1 నిష్పత్తి ప్రకారం ఎంపిక చేసి వెబ్సైట్ https://deonagarkurnool.weebly.com నందు ఉంచడం జరిగిందని ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలు ఉంటే 24వ తేదీ 12 గంటలకు నాగర్ కర్నూల్ కర్నూలు డి ఈ ఓ కార్యాలయం యందు తెలపాలని జిల్లా విద్యాశాఖ అధికారి అయిన గోవిందరాజులు ప్రకటనలో తెలిపారు.

## తెలంగాణ మలిదశ ఉద్యమ జేఏసీ మండల చైర్మన్ పర్సరాములు గౌడ్ మృతి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -23(అక్షరం న్యూస్ ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలము పోతుగల్ గ్రామంలో మాజీ మండల విద్యాధికారి, తెలంగాణ మలిదశ ఉద్యమం సందర్భంగా మండల జేఏసీ చైర్మన్ గా క్రియాశీలకంగా వ్యవహరించిన బత్తిని పర్సరాములు గౌడ్(75) అనారోగ్యంతో మృతి చెందారు. ఉపాధ్యాయులుగా మండల విద్యాధికారిగా ముస్తాబాద్ గంబీరావు పేట్ మండలాల్లో పనిచేసారు ఉపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులు, మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వెలుముల రామిరెడ్డి, సంఘ ప్రతినిధి పప్పుల తుకారం గాంధీ, సాహితీవేత్త గరిపెల్లి అశోక్ కుమార్, విద్యావంతులు, ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి నివాళులు అర్పించారు. అంత్యక్రియల్లో పాల్గొని అంతిమ వీడ్కోలు తెలిపారు.

# విలీన గ్రామాల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు







**- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**
**- 15వ డివిజన్ అభివృద్ధికి కోటి 35 లక్షల మంజూరు..**
**- 35 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన..**
**- జాతీయ రహదార్ల ద్వారా ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు ఏర్పాటు..**
**- సర్వీస్ రోడ్ల ద్వారా ఖమ్మం పట్టణానికి మరింత వెసలుబాటు..**
**- ఖమ్మం నగరంలో సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 23 (అక్షరంన్యూస్):** ఖమ్మం నగరంలోని విలీన గ్రామాల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ అల్లీపురంలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధులు రూ. 35 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా లిమంత్రి మాట్లాడుతూ,లి నగరంలో ఉంటే అభివృద్ధికి అధిక నిధులు వస్తాయని గతంలో ప్రభుత్వాలను ఒప్పించి విలీనం చేసి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, పట్టణంలో ఉన్న సౌకర్యాలు ప్రజలకు అందాలని, అన్ని కాలనీలలో కూడా సీసీ రోడ్లు, డ్రైయిన్లు ఉండాలని అన్నారు. మంచినీటి సరఫరా, విద్య, వైద్య సౌకర్యాలు అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో పని చేశామని అన్నారు. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ కు అనుగుణంగా రోడ్లను డబుల్, ఫోర్ లైన్ రోడ్లుగా అభివృద్ధి చేస్తున్నామని, జాతీయ రహదారులు ఖమ్మం పట్టణానికి రాకుండా, నేరుగా ఇతర జిల్లాలకు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. దేవరపల్లి, రాజమండ్రి, అమరావతి, విజయవాడ జాతీయ రోడ్లు త్వరలో వస్తాయని, వీటి ద్వారా ఖమ్మం చుట్టూ రింగ్ రోడ్డు వచ్చే అవకాశం ఉందని అన్నారు. జాతీయ రోడ్లకు సర్వీస్ రోడ్లు వేసి ఖమ్మం పట్టణానికి మరింత వెసలుబాటు తీసుకొని వస్తామని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించు కుంటూ విలీన గ్రామాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మన రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల వరకు రుణమాఫీ చేశామని మంత్రి తెలిపారు. తెల్ల రేషన్ కార్డు లేని రైతులను కుటుంబ సర్వే ద్వారా నిర్ధారణ చేసి, రుణమాఫీ పథకం వర్తింప చేస్తామని అన్నారు. 2 లక్షల పైన ఉన్న రుణాలు ఉన్న రైతులకు షెడ్యూల్ ప్రకటించి రెండు లక్షలు పైన ఉన్న మొత్తం కట్టిన వారికి రెండు లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేస్తామని అన్నారు. రుణమాఫీ పూర్తయిన రైతులకు కొత్త అప్పులు వస్తాయని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొదటి సంవత్సరంలోనే 31 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ మాత్రమే నని అన్నారు. రుణమాఫీ పథకం తర్వాత రైతు భరోసా పథకం అమలు అవుతుందని అన్నారు. రైతుల పంటలకు కూడా పంటల బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందని మంత్రి తెలిపారు. రోజుకు 50 కోట్లు ఖర్చు చేసి రైతులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేస్తున్నామని మంత్రి తెలిపారు. సన్నాలు పండించే రైతులకు 500 రూపాయల బోనస్ ప్రకటించామని అన్నారు. క్వింటాల్ కు వెయ్యి రూపాయలు నష్టం వచ్చినప్పటికీ తడిచిన పెసర్లను మద్దతు ధరపై కొనుగోలు చేశామని తెలిపారు. మొక్కజొన్నలు, సోయా, పొద్దు తిరుగుడు, కందులు, ఎర్ర జొన్నలు మొదలగు పంటలకు మార్కెట్ లో ధర లేని సమయంలో వేల కోట్ల నష్టం వచ్చినప్పటికీ రైతులను నిలబెట్టాలని మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. 15వ డివిజన్ కార్పొరేటర్ కరుణ ప్రతిపాదనల మేరకు విలీన గ్రామాల అభివృద్ధికి కోటి 35 లక్షల మంజూరు చేస్తున్నామని అన్నారు. ఎస్సీ కాలనీలో పూర్తి స్థాయి సిసి రోడ్, డ్రైయిన్లు వేయాలని అన్నారు. పెండింగ్ అభివృద్ధి పనులకు నిధులను త్వరలో మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, 15వ డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, సహాయ కమీషనర్ సంపత్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు లాభాల వాటాలో అన్యాయం

**- సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యం అరికట్టాలి ,టీబిజికిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం**
**- కార్మికులను మభ్యపెడుతున్న రికగ్నైజ్ రిప్రెజంటేషన్ కార్మిక సంఘాలు**
**- ప్రకటించిన లాభాలలో మొత్తం కార్మికుల ఖాతాల్లో జమచేయాలి టీబిజికిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : కాపు కృష్ణ**
**- టీబిజికిఎస్ ఆధ్వర్యంలో హెడ్ ఆఫీస్ ఎదుట రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ సెప్టెంబర్.23/ అక్షరం న్యూస్:** సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు లాభాల వటాలో అన్యాయం జరుగుతోందని టీబిజికిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ అన్నారు. సోమవారం టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణ హెడ్ ఆఫీస్ ఎదుట రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈసందర్భంగా కాపు కృష్ణ మాట్లాడుతూ సింగరేణి సంస్థ సాధించిన నికర లాభం రూ. 4,701కోట్లపై ప్రకటించిన 33 శాతం వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ పై రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ జోక్యం అరికట్టాలన్నారు. రూ. 4,701కోట్లు నికర లాభం ప్రకటించి ప్రభుత్వం 2,289కోట్లు సంస్థ డెవలప్ మెంట్ కొరకు అనిచెప్పి పక్కన పెట్టి ,రూ. 2,412 కోట్లలో 33 శాతం ఇస్తమానడం ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనం అన్నారు. రూ.4,701కోట్లలో 33శాతంలో కార్మికులకు రూ.1,550కోట్లు పంచగ మిగిలిన 67శాతం రూ. 3,150కోట్లు సంస్థ అభివృద్ధి కొరకు వాడాలని పేర్కొనడం గతంలో ఎప్పుడు జరగలేదని, గతంలో ఎప్పుడూ లేనిది కొత్త వరవడి ప్రభుత్వం సృష్టిస్తోందని, కార్మికుల కష్టార్జితాన్ని దోచుకోవడమే అని అలాగే రాజకీయ జోక్యం వల్ల సంస్థ మనగడకు, కార్మికులకు ఇబ్బంది కలుగుతుందని రాజకీయ జోక్యాన్ని తగ్గించాలని పేర్కొన్నారు. వెంటనే ప్రకటించిన మొత్తం లాభాలలో నుండి 33శాతం లాభాల వాటా కార్మికులకు వెంటనే ఒక తేదీ ప్రకటించి వారి ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. రికగ్నైజ్డ్, రిప్రజెంటేషన్ యూనియన్ నాయకులు కార్మికుల్ని మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, యూనియన్ ఎలక్షన్ జరిగి 9నెలలు గడుస్తున్నా రికగ్నైజ్డ్ రిప్రజెంట్ యూనియన్లుగా ఎన్నికై కార్మికులకు ఇస్తానన్నా హామీలు ఒక్కటి కూడా ఇప్పటివరకు అమలు చేపించకుండా మరచిన యూనియన్లు కార్మికుల్ని మభ్యపెడుతున్నారని , రూ.4701 కోట్ల రూపాయల లాభాల మాట టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి,ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ సొంతగా చెప్పిన నికర లాభం కాదని, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం చెప్పినదేనని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ దామోదర్, చుంచుపల్లి మండల మాజీ ఎంపీపీ భదవత్ శాంతి, వార్డు కౌన్సిలర్లు వేముల ప్రసాద్ బాబు,అంబుల వేణుగోపాల్, టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ మెంబర్లు వసికర్ల కిరణ్, కుమార్, కాగితపు విజయ్ కుమార్, బూర్గుల రవికుమార్, సూరజ్, వెంకటేశ్వర్లు, తోగరు.రాజశేఖర్, అశోక్, సురేందర్, కుమార్, జైపాల్, రవి వర్మ, సూరజ్, శైలర్, కిరణ్, అరుణ్, సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, సాయి, మొయినుఉద్దీన్, శంకర్, సుందర్, సురేందర్,చంద్రయ్య, నగేష్, షరీఫ్, ఖాజా, శంకర్, సుందర్, హుసేన్, గౌస్ , రాజశేఖర్, సూరి, సూర్యనారాయణ, ప్రకాష్, షణ్ముఖ్ సిద్దు టీబీజీకేఎస్ నాయకులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కార్మిక సోదరులు సానుభూతిపరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో అత్యధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు చేయడమే మా లక్ష్యం

**- ఎడ్ల అశోక్ రెడ్డి ఖమ్మం జిల్లా సభ్యత్వ ప్రముఖ్**
**- జిల్లాలో మూడు లక్షల సభ్యత్వం చేయడమే మా లక్ష్యం...**
**- ఖమ్మం జిల్లా భాజాపా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ**



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 23( అక్షరంన్యూస్):** బిజెపి పార్టీ ఖమ్మం జిల్లా సభ్యత్వ ప్రముఖ్ ఎడ్లా అశోక్ రెడ్డి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ సత్తుపల్లి నియోజకవర్గ పర్యటనలో భాగంగా సోమవారం తల్లాడ మండల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా సభ్యత ప్రముఖ్ ఎడ్లా అశోక్ రెడ్డి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు స్థానిక నాయకులతో కలిసి తల్లాడ లో పలువురకు సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత దశాబ్ద కాలము నుంచి ప్రపంచంలోనే అతిపెద్ద సభ్యత్వం ఉన్నటువంటి ఏకైక పార్టీ భాజాపా అని తెలిపారు దేశవ్యాప్తంగా భాజపా సస్తాగతంగా ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతుంది అన్నారు. తెలంగాణలో గత పదవ తారీకు నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించడం జరిగిందని ఖమ్మం జిల్లాలో కూడా విస్తృతస్థాయిలో సభ్యత్వ నమోదు జరుగుతుందని జిల్లాలో మూడు లక్షలు సభ్యత్వం చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు తల్లాడ మండలంలో 12 వేల సభ్యత్వం చేయాలని ప్రతి బూతు నందు సభ్యత్వం నమోదు జరుగుతుందని తెలిపారు. ఎక్కడ చూసినా భాజపాలో చేరుటకు ప్రజలు సుమకుత వ్యక్తం చేస్తున్నారని ముఖ్యంగా యువత రైతులు మహిళలు కార్మికులు పెద్ద సంఖ్యలో చేరుతున్నారని తెలిపారు.

సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మా నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటింటికీ వెళ్లి ఇంటికొక సభ్యత్వం నమోదు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు ఖమ్మం జిల్లాలో భాజాపాను అతిపెద్ద పార్టీగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మేము అన్ని స్థానాలకు పోటీ చేసి విజయం వైపు దూసుకు వెళ్తామని అన్నారు ఏ గ్రామానికి వెళ్లిన ఏ పల్లెకు వెళ్లిన భాజపాకు బ్రహ్మరథం పడుతున్నారని స్వచ్ఛందంగా వచ్చి చేరుతున్నారని తెలిపారు దేశంలో నరేంద్ర మోడీ పాలన వలె తెలంగాణలో కూడాఅవినీతి లేని భాజాపా పాలన రావాలని కోరుకుంటున్నారని తెలిపారు తెలంగాణలో ప్రజా పాలన ప్రజలను అపహాస్యం చేసే విధంగా ఉందన్నారు మన జిల్లాలో నాగార్జునసాగర్ కాలువ కింద రెండు లక్షల 54 వేల ఎకరాల పంటలు కాలువలు తెగి రైతులకు పంటలు ఎండిపోతుంటే ఇక్కడ ముగ్గురు మంత్రులు ఉండే సరిగా కాలువలు రిపేరు చేయలేక 25 రోజులు కావస్తున్న నీటిని ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వ పాలన ఉన్నది అన్నారు ఇదే వారి ప్రజా పాలనకు అర్థం పడుతుందని అన్నారు వారు ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలలో రైతు రుణమాఫీ ఏమైందని అన్నారు రైతుబంధు ఏమైందని తెలిపారు.

రైతులకుపంటల బీమా పథకం ఏమైందని అన్నారు రైతులు అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని గుర్తించి వారికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం తక్షణమే స్పందించి కొర్రీలు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని రైతుబంధు రైతులకు కౌలు రైతులకు రైతు కూలీలకు వేయాలనిపంటల బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు తక్షణమే కాలువలు యుద్ధ ప్రాతిపదికపై బాగు చేయించి ఎండిపోతున్న పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు.

లేనట్లయితే రైతుల తరపున భాజపా పోరాటం చేస్తుందని హెచ్చరిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు చావా కిరణ్ నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ని వీరంరాజు జిల్లా కార్యదర్శి మున్నా మిశ్రా మండల ప్రధాన కార్యదర్శిగాదె కృష్ణారావు కార్యదర్శి రాయల రమేష్ మండల ఉపాధ్యక్షులు సంగీతం సాయి చంద్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు వాడవల్లి నాగేశ్వరరావు దళితమోర్చా మండల అధ్యక్షులు గొల్లమండల నరేష్ యువమోర్చా అధ్యక్షులు ఎల్లంకి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609